https://www.telugudesam.org



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

జన్మదిన వేడుకలు జరుపుకోవడం లేదు
- స్పీకర్ అయ్యన్న 10

బాధితులందరికీ సాయం అందిస్తాం: మంత్రి నారాయణ 11

# నేనున్నా.. అధైర్యపడొద్దు..!!



- వరద బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుంది
- చివరి వ్యక్తివరకు ఆహారం అందించేందుకు కృషి
- సురక్షిత తాగునీరు సరఫరాపై ప్రత్యేక దృష్టి
- అంటువ్యాధుల ప్రబలకుండా తగు జాగ్రత్తలు..
- పారిశుద్ధ్య నిర్వహణ అత్యంత ప్రాధాన్యతాంశం
- బాధితుల సాయానికి స్ఫూర్తితో ముందుకురండి
- నష్టాలను కేంద్రానికి నివేదించి.. సాయం కోరతాం
- రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

2లో

## అలసత్వాన్ని ఉపేక్షించను



- వరద సహాయక చర్యల్లో నిర్లక్ష్యం చూపితే కఠిన చర్యలు
- బాధితులను ఆదుకునేందుకు సర్వశక్తులూ ఒడ్డుతున్నాం
- ప్రజలకు నష్టం జరిగితే సహించేది లేదు
- మీడియా సమావేశంలో సీఎం చంద్రబాబునాయుడు స్పష్టీకరణ

3



## నాలుగ్గంటలూ.. జేసీబీపైనే!

వరద ప్రభావిత ప్రాంతాల్లో సీఎం చంద్రబాబు

## గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే వరద ముంపు

- బుడమేరును గత ప్రభుత్వం పట్టించుకోలేదు
- డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్

8




పవన్ రూ.1 కోటి విరాళం 8

## విపత్తుల్లోనూ చెత్తరాజకీయాలా..

- ఐదేళ్లు బుడమేరును గాలికొదిలేసి ఇప్పుడు బురద జల్లుతున్న జగన్
- జనం ఇబ్బందులు పట్టవు, విషప్రచారమే జగన్ ధ్యేయం
- సీఎం చంద్రబాబు వల్లే యుద్ధప్రాతిపదికన సహాయ చర్యలు
- అమరావతిపై తప్పుడు ప్రచారాలు సిగ్గుచేటు
- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా ధ్వజం

10

మంత్రి లోకేష్ పర్యవేక్షణలో..

## బాధితుల చెంతకే సాయం

- మంత్రులు, అధికారులతో లోకేష్ సమీక్షలు
- కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి సహాయ కార్యక్రమాల పర్యవేక్షణ
- పడవలు, హెలికాప్టర్లు, డ్రోన్ల ద్వారా ఆహారం, నీరు అందజేత
- కృష్ణాలో తగ్గుతున్న వరద

4



## ఇంకా వరదనీటిలోనే...



- నెమ్మదిగా తేరుకుంటున్న విజయవాడ
- ప్రభుత్వం ముమ్మర సహాయక చర్యలు

6

లోపలి పేజీల్లో..

ఏపీ, తెలంగాణకు రూ. కోటి చొప్పున హెరిటేజ్ విరాళం
- ప్రకటించిన నారా భువనేశ్వరి 9

నెల్లూరు టీడీపీ ఎంపీ రూ.కోటి విరాళం 8

మంచిమనసు చాటుకున్న బాలయ్య
తెలుగురాష్ట్రాలకు రూ.50 లక్షల చొప్పున విరాళం 8

5 ఆపద్బాంధవుడు.. చంద్రన్న!

బాధితులందరినీ ఆదుకుంటాం
- మంత్రి పార్థసారథి 12

చైతన్యరథం





వరద సహాయక చర్యలపై ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం రాత్రి అధికారులు, మంత్రులతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్వహించిన సమీక్ష

# నేనున్నా.. అధైర్యపడొద్దు

- వరద బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుంది
- చివరి వ్యక్తివరకు ఆహారం అందించేందుకు కృషి
- సురక్షిత తాగునీరు సరఫరాపై ప్రత్యేక దృష్టి
- అంటువ్యాధుల ప్రబలకుండా తగు జాగ్రత్తలు..
- పారిశుద్ధ్య నిర్వహణ అత్యంత ప్రాధాన్యతాంశం
- బాధితుల సాయానికి స్ఫూర్తితో ముందుకురండి
- నష్టాలను కేంద్రానికి నివేదించి.. సాయం కోరతాం
- రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు





అమరావతి (చైతన్యరథం): వరద బాధితులు అధైర్యపడొద్దని, అన్ని విధాలా ప్రభుత్వం అండగా ఉంటుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంగళవారం మూడోరోజూ భరోసానిచ్చారు. తొలుత విజయవాడలోని ముంపు ప్రభావిత ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించారు. నాలుగున్నర గంటలపాటు వరద ముంపు ప్రాంతాల్లో పర్యటించి.. అధైర్యపడొద్దు.. మీ వెంటే నేనున్నా.. అంటూ భరోసా కల్పిస్తూ సహాయక చర్యలను పర్యవేక్షించారు. అనంతరం కలెక్టరేట్‌లో ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించిన అనంతరం మీడియాతో మాట్లాడారు.

వరద ప్రభావిత ప్రాంతాల్లో చేపడుతున్న సహాయక చర్యల్లో డ్రోన్లను విజయవంతంగా ఉపయోగించుకోగలిగామన్నారు. మంగళవారం 25 డ్రోన్లను ఉపయోగించామని, రేపు అదనంగా మరో 30, 40 డ్రోన్లు తీసుకుంటున్నట్టు చెప్పారు. హెలికాప్టర్లు కూడా సహాయక చర్యల్లో ముమ్మరంగా పాల్గొన్నాయని, బుధవారంనుంచి వైద్య శిబిరాలు ఎక్కడికక్కడ పెట్టడం జరుగుతుందన్నారు. వరద పరిస్థితిపై వివరాలు అందిస్తూ.. 'మంచినీటిపై ఫిర్యాదులు వచ్చాయి. ఈ నేపథ్యంలో వీలైనంత ఎక్కువగా బాటిల్స్ తీసుకొచ్చి పెద్దఎత్తున అందిస్తాం. అదేవిధంగా బుధవారం 180 ట్యాంకర్లు తీసుకొచ్చి నీళ్లను అందించే ఏర్పాట్లు చేస్తున్నాం. రేపు సాయంత్రానికి అన్ని వాటర్ స్కీమ్స్ సిద్ధవవుతాయి. అయితే ఆ నీరు వెంటనే తాగడానికి పనికిరావు. రెండు మూడు రోజులు పడుతుంది. ఈలోగా ఆ నీటిని ఎలా ఉపయోగించుకోవాలనే దానిపై మార్గదర్శకాలిస్తాం. అదేవిధంగా విద్యుత్ స్టేషన్లను ఎన్ని వీలైతే అన్ని సిద్ధంచేసి బుధవారం లేదా గురువారంలోగా చివరి వరకు విద్యుత్ ఇచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం. విద్యుత్ స్టేషన్లు, సబ్ స్టేషన్లు, ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద నీళ్లుఉంటే షాక్‌కొట్టే పరిస్థితి ఉంటుంది. అందువల్ల ప్రమాద నివారణ చర్యలు పూర్తిచేసి విద్యుత్ పునరుద్ధరించేందుకు స్పష్టమైన ఆదేశాలిచ్చాం. ఫైర్ ఇంజిన్లను పెద్దఎత్తున తెప్పించి.. ప్రతి ఇంటినీ శుభ్రపరిచేందుకు చర్యలు తీసుకుంటాం. వరద నీరు బయటకు పోయినచోట పారిశుధ్య కార్యక్రమాలను నిర్వహిస్తాం. డ్రెయిన్లలో ఎక్కడైనా అడ్డంకులుంటే తొలగించి.. వరదనీరు సాఫీగా పోవడానికి చర్యలు తీసుకుంటాం. పారిశుద్ధ్య కార్యక్రమాల్లో డ్రోన్లను ఉపయోగించే ఆలోచన చేస్తున్నాం. చెత్తాచెదారాన్ని పూర్తిగా శుభ్రం చేయడానికి అనేక చర్యలు తీసుకుంటున్నాం. ఎక్కడైనా డెడ్ బాడీలుంటే వాటికి పోస్టుమార్టం నిర్వహించి సంబంధిత కుటుంబాలకు అప్పగించే బాధ్యత తీసుకుంటాం. సరైన పారిశుద్ధ్యం లేకుంటే అంటురోగాలు ప్రబలే ప్రమాదముంది. అందుకే అప్రమత్తతో వ్యవహరిస్తూ సరైన కార్యాచరణతో పారిశుద్ధ్య కార్యక్రమాల నిర్వహణకు స్పష్టమైన ఆదేశాలిచ్చాం' అని ముఖ్యమంత్రి వివరించారు.

'ఈరోజు నేను దాదాపు 25 కి.మీ.మేర వరద ప్రభావిత ప్రాంతాల్లో తిరిగాను. ప్రజల కష్టాలను స్వయంగా చూశాను. అంబాపురంలో ఒకరు మాకు ఆహార ప్యాకెట్లు వచ్చాయి. పిల్లలకు నిన్నటినుంచి మంచినీరు లేదని, పంపించాలని అడిగారు. అలాంటి పరిస్థితి చూసినపుడు బాధేస్తోంది. చివరి మైలువరకూ బాధితులకు ఆహారం అందేలా కృషిచేయాలని ఆదేశాలిచ్చాం. ఎక్కడెక్కడ అయితే తమకు ఆహారం అందలేదనే ఫిర్యాదులు వచ్చాయో వాటి సమాచారాన్ని అధికారులకు ఇచ్చాం. ఎట్టిపరిస్థితుల్లోనూ ఆయా చోట్లకు ఆహారం అందించేలా ఆదేశించాను. ఏ సచివాలయాల పరిధిలో అయితే అవసరం మేరకు సిబ్బంది లేరో అక్కడ రెగ్యులర్ పేమెంట్ ఇచ్చి సహాయకులను నియమించుకోవాలి. ఏ ఒక్కరినీ వదలకుండా ఉదయం అల్పాహారం నుంచి రాత్రి భోజనం వరకు అందించాలని ఆదేశాలిచ్చాం. అక్కడక్కడ ఆహార ప్యాకెట్లు, బిస్కట్ ప్యాకెట్లు విసిరేస్తున్నారు. అవి నీటిలో పడుతున్నాయి. ఇది సరైంది కాదు. గౌరవప్రదంగా చేతికందించే బాధ్యత తీసుకోవాలి. ఈరోజు చాలావరకు ట్రాన్స్‌పోర్టుపరంగా ట్రాక్టర్లు ఉపయోగపడ్డాయి. బుధవారం ఎన్ని ట్రాక్టర్లు కావాలో, ఎన్ని చిన్న వాహనాలు కావాలో అన్నీ పెడతాం. ప్రతి వాహనం పోలీస్ ఎస్కార్ట్‌తో నేరుగా సచివాలయానికే వెళుతుంది. నేరుగా ప్రజల వద్దకే వచ్చి ఆహారాన్ని అందిస్తాం. ఈ విషయంలో ప్రజలు సహకరించాలి. ప్రతి వార్డులో వెయ్యి కుటుంబాలకు ఒకరిని పెట్టి వారికి సెల్‌ఫోన్ ఇస్తాం. ఎప్పటికప్పుడు వారు ఏదైనా మెసేజ్ పంపాలంటే పంపించే ఏర్పాట్లు చేస్తాం. సచివాలయానికి ఒక ప్రత్యేక అధికారిని నియమిస్తాం' అని సీఎం చంద్రబాబు ఏర్పాట్లను వివరించారు.

'ఆరోగ్యాన్ని కాపాడ్డానికి ఏమిచేస్తే బాగుంటుంది.. ఏమిచేయకూడదు.. అనే దానిపై ప్రత్యేకంగా పాంప్లెట్ తెస్తాం. తద్వారా ప్రజా చైతన్యంతో వారి ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ఏమేం చేయాలో అన్నీ చేస్తాం. టెక్నాలజీ ఉపయోగించి ఎన్యూమరేషన్‌కు కూడా సెల్‌ఫోన్లను, డ్రోన్లను వాడమంటున్నాం. రాష్ట్రం మొత్తంమీద ఎక్కడెక్కడ పంటలు దెబ్బతిన్నాయో డ్రోన్ ద్వారా డేటా తీసుకోవాలని ఆదేశించాం. అదేవిధంగా ఇళ్లల్లో, స్కూటర్లలోకి, మోటారు బైకుల్లోకి, కార్లలోకి నీరు వచ్చి దెబ్బతింటే వాటినన్నింటినీ శుభ్రం చేసే బాధ్యత ఫైర్ సర్వీసెస్‌కు అప్పగిస్తాం. అవసరమైతె రిపేర్ల విషయం కూడా ఆలోచిస్తాం. రేపో ఎల్లుండో బ్యాంకులు, బీమా సంస్థలతోనూ మీటింగ్ పెడతాం. ఆటోలు, కార్లు వంటివాటికి బీమా ఇప్పించాల్సిన అవసరముంది. ఆ బీమా మొత్తం ఇప్పించడానికి ఏమి చేయాలో చేసి.. క్లెయిమ్‌లు ఇప్పించడానికి సర్టిఫికెట్లు అందిస్తాం. అదేవిధంగా కొందరి వ్యాపారాలు దెబ్బతిన్నాయి. చిన్నిచిన్న షాపులు పోయాయి. మూడు రోజులుగా ఎవరికీ ఏ పనీ లేకుండా ఇబ్బందిపడుతున్నారు. వీటన్నింటినీ విశ్లేషించి ఏవిధంగా వీరికి సహాయం చేయగలగుతామనే విషయంపైనా ఆలోచిస్తున్నాం. ప్రతి కుటుంబంలోనూ ప్రతివ్యక్తీ నష్టపోయారు. ఈవిధంగా నష్టపోయిన దానికి ఏం చేయాలో అన్నీ చేస్తాం. రిలీఫ్ ఇవ్వడానికి కొత్త మార్గదర్శకాలను ఖరారు చేస్తాం. మొత్తం సహాయ కార్యక్రమాలు పూర్తయిన తర్వాతనే ఇక్కడున్న అధికార యంత్రాంగమంతా తదుపరి కార్యాచరణకు వెళతాం' అని చంద్రబాబు హామీ ఇచ్చారు.

### వరద నీటి నిర్వహణ వ్యవస్థపై ప్రత్యేక దృష్టి

'అందరి ఆలోచనలను తీసుకొని సమర్థంగా పనిచేసేందుకు సిద్ధమవుతాం. బుడమేరు నుంచి నీరు నేరుగా సింగ్‌నగర్‌కు రాకుండా కొల్లేరు లేదంటే వీటీపీఎస్ నుంచి కృష్ణానదికి వచ్చేలా అక్కడున్న అడ్డంకులను త్వరలోనే నివారిస్తాం. కృష్ణలంకలో ఉన్న గోడకు సంబంధించి లక్ష్యం పెట్టుకుంటాం. గోడకు లోపల ఉన్న నీటిని వీలైనంత త్వరగా లిఫ్ట్ చేస్తాం. ఇలా ప్రతి విషయాన్నీ విశ్లేషించుకొని ప్రతి పనినీ పూర్తిచేస్తాం. డ్రెయిన్ వ్యవస్థను పటిష్టం చేసేలా చూస్తాం. మున్ముందు ఈ నగరానికి ఇలాంటి పరిస్థితి రాకుండా చాలా స్పష్టమైన కార్యాచరణతో ముందుకెళ్తాం. వరద నీటి మేనేజ్‌మెంట్ సిస్టమ్‌కు సంబంధించి ఎల్ అండ్ టీ ఆధ్వర్యంలో ఓ ప్రాజెక్టు చేశాం. గత ప్రభుత్వం దీన్ని ఆపేసింది. మళ్లీ దీన్ని పునరుద్ధరిస్తాం. కృష్ణా నదిలో వరద బాగా తగ్గింది. నిన్న ఈ సమయానికి చూస్తే 11.43 లక్షల క్యూసెక్కులు ఉండగా ఈ రోజు 6.65 లక్షల క్యూసెక్కులకు తగ్గింది. రేపటికి ఇంకా తగ్గే అవకాశముంది. వరద నష్టంపై కేంద్ర ప్రభుత్వానికి నివేదిక పంపి.. సహాయాన్ని కోరతాం' అని చంద్రబాబు వివరించారు.

'వరదల కారణంగా చాలా ఇళ్లు దెబ్బతిన్నాయి. ఇంట్లో ఉన్న వారికి ఇబ్బంది కలిగింది. ఇంట్లోని వస్తువులు దెబ్బతిన్నాయి. ఎన్యూమరేషన్ చేస్తే వివరాలు వస్తాయి. పశువుల మేతపైనా దృష్టిసారిస్తాం. వరదల్లో ఓ లైన్‌మ్యాన్ కరెంట్ షాక్‌తో చనిపోయారు. ఆయనకు డిపార్టుమెంట్ తరపున రూ. 20 లక్షలు, ప్రభుత్వం తరపున మరో రూ. 10 లక్షలు మొత్తం రూ.30 లక్షలు అందించి న్యాయం చేస్తాం' అని సీఎం వివరించారు.

'ఈ రోజు వరద బాధితులకు సహాయం అందించేందుకు చాలామంది ముందుకొచ్చారు. కొందరు రూ.కోటి, మరికొందరు రూ.50 లక్షలు, కొందరు రూ.20 లక్షలు, రూ.10 లక్షలు ఇస్తున్నారు. వీరిని స్ఫూర్తిగా తీసుకొని మరింతమంది ముందుకురావాలని కోరుతున్నాం. ఇలా ముందుకొచ్చిన వారందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నా. ప్రభుత్వం తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నా. విజయవాడలో ఉన్నవారిలో కూడా స్ఫూర్తి రావాలి. మానవతా దృక్పథంతో అందరూ ముందుకొచ్చి ఆదుకోండి.. విరాళాలు అందించేందుకు డిజిటల్ ప్లాట్‌ఫామ్స్, క్యూఆర్ కోడ్‌లను ఏర్పాటు చేసి వివరాలను ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాకు, సోషల్ మీడియాకు ఇస్తున్నాం' అని చంద్రబాబు వివరించారు.

బాధితులు అందరికీ న్యాయం చేస్తామన్నారు. వరద ప్రాంతంలో వాస్తవ పరిస్థితులను లోతుగా తెలుసుకునేందుకు ప్రొక్లెయిన్‌లో వెళ్లానని, హెలికాప్టర్‌లో వెళ్లొచ్చుకానీ.. హెలికాప్టర్‌లో అయితే పైనుంచి చూడ్డమే అవుతుంది. కింద పరిస్థితులను లోతుగా పరిశీలనకు వీలుకాదన్నారు. అందుకే ఎవరూ వెళ్లడానికి వీల్లేని మారుమూల ప్రాంతాలకు సైతం వెళ్లాను. రేపు, ఎల్లుండిలోగా వరద ప్రభావిత ప్రాంతాల్లో సాధారణ పరిస్థితిని తీసుకొచ్చేందుకు అన్ని విధాలా కృషిచేస్తున్నామని చంద్రబాబు వివరించారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రూ.కోటి విరాళం ప్రకటించడం పట్ల చంద్రబాబు కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు.

# అలసత్వాన్ని ఉపేక్షించను

- వరద సహాయక చర్యల్లో నిర్లక్ష్యం చూపితే కఠిన చర్యలు
- బాధితులను ఆదుకునేందుకు సర్వశక్తులూ ఒడ్డుతున్నాం
- ప్రజలకు నష్టం జరిగితే సహించేది లేదు
- మీడియా సమావేశంలో సీఎం చంద్రబాబునాయుడు స్పష్టీకరణ



విజయవాడ (చైతన్య రథం): కృష్ణమ్మ ఉగ్ర వరదలో చిక్కుకుని మూడు రోజులుగా ఇబ్బంది పడుతున్న బాధితులను రక్షించేందుకు ప్రభుత్వం సర్వశక్తులూ ఒడ్డుతోందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో పర్యటించి బాధితులకు ఆహారం అందజేస్తున్నామన్నారు. అనూహ్య వరదనుంచి ప్రజలను రక్షించేందుకు ఆరు హెలికాప్టర్లు, 30 డ్రోన్ల సాయంతో ఆహార పంపిణీ, సహాయ కార్యక్రమాలు చేపడుతున్నట్టు ప్రకటించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు వరద సహాయక చర్యల్లో నిమగ్నమైన యంత్రాంగం మానవతా దృక్పథంతో పని చేయాలని సీఎం చంద్రబాబు సూచించారు. విధి నిర్వహణలో అలసత్వాన్ని ఉపేక్షించేది లేదని, సహాయక చర్యల్లో నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మూడోరోజు వరద ప్రాంతాల పర్యటనకు వెళ్తూ.. మంగళవారం ఉదయం కొద్దిసేపు మీడియాతో మాట్లాడారు.

'179 సచివాలయవాల పరిధిలో.. ఒక్కో సచివాలయానికి ఒక సీనియర్ అధికారిని నియమించాం. బాధితుల వద్దకు ట్రాక్టర్లు, వ్యాన్లు, ప్రొక్లెయిన్లు, బోట్లు... ఎలా వెళ్లడానికి సాధ్యమైతే అవిధంగా వెళ్లేందుకు ఏర్పాట్లు చేశాం. 32మంది ఐఏఎస్ అధికారులు విధుల్లో ఉన్నారు. 10 జిల్లాల నుంచి బాధితుల కోసం ఆహారం తెప్పిస్తున్నాం. మూడు పూటలా బాధితులకు ఆహారం అందిస్తున్నాం. చివరి వ్యక్తి వరకూ సాయం అందిస్తాం. నా సర్వశక్తులొడ్డైనా బాధితులను ఆదుకుంటా. రెండు రోజులు ఇబ్బంది పడ్డారు. ఇక ఇబ్బంది పడటానికి అవకాశం ఉండకూడదు. ఇప్పటికే అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చాను. వాటిని పాటించకపోతే కఠిన చర్యలకు తీసుకోవడానికి వెనకాడను. ఆహార సరఫరా సమయంలో బాధితులు ఎక్కువగా గుమికూడకుండా ఉంటే మీరుండే ప్రాంతానికే తీసుకొచ్చి అందిస్తాం. ఒక్కో బోటులో నలుగురు సిబ్బంది, ఒక ఆక్టోపస్, ఒక గ్రేహౌండ్ ఉంటారు. సరిగా పనిచేయని పోలీసులను కూడా హెచ్చరిస్తున్నా. ప్రజలకు నష్టం జరిగితే ఊరుకునేది లేదు. రెండు రోజులుగా వరద బాధిత ప్రజలు పడుతున్న బాధలు నేను నేరుగా చూశాను. బిడ్డను బతికించుకోవడానికి భార్యను భర్త వదిలి రావాల్సి వచ్చిందంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో మనం అర్థం చేసుకోవాలి. వృద్ధులు నడవలేక ఇబ్బందులు పడుతున్నారు. ప్రతి ఇంట్లోకి నీళ్లతోపాటు పాములు వచ్చి చేరుతున్నాయి. దీంతో భయాందోళనకు గురవుతున్నారు. ప్రతి కుటుంబం బాధలో ఉంది. మానవతా దృక్పథంతో పని చేద్దాం. బాధితులు కూడా ఐవీఆర్ఎస్ కాల్‌కు సరైన సమాధానమివ్వండి. ఎక్కడ ఆహారం అందలేదో అక్కడికి అధికారులను పంపుతాం. విపత్కర పరిస్థితుల్లో ఉన్నప్పుడు ఎప్పటికప్పుడు సమాచారం అందించాలి. మూడు రోజులుగా వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటిస్తున్నా. ఇకనుండి ఎవ్వరు పని చేయకపోయినా కఠిన చర్యలు ఉంటాయి. మానవతా దృక్పథంతో పనిచేసి ప్రభుత్వ ప్రతిష్ట పెంచుకుందాం. ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు సర్వశక్తులు ఒడ్డి కాపాడాలి. నిర్లక్ష్యంగా వ్యవహరించడం మంచిది కాదు. బాధితుల కోసం ఎంతైనా ఖర్చు చేస్తాం. బాధితులంతా సంయమనం పాటించాలి. అరగంట ఆలస్యమైనా అందరికీ న్యాయం చేస్తాం. రాష్ట్రంలోని ప్రజలకూ పిలుపునిస్తున్నా. సమాజంలో బాధ్యత కలిగిన మనం బాధితులకు అండగా నిలవాల్సిన అవసరముంది. ఏవిధంగా సాయమందిస్తారో మీ ఇష్టం. సాటి మనిషి ఇబ్బందుల్లో ఉన్నప్పుడు భోజనం అందిస్తారా? నిత్యావసర సరకులు అందిస్తారా? పరామర్శించి ధైర్యం చెప్తారా. ఏదైనా మీ శక్తి మేరకకు చేయండి. సమాజం బాగుంటేనే మనం బాగుంటాం. మేము చేయాల్సిన పనులన్నీ చేస్తున్నాం' అని సీఎం చంద్రబాబు వెల్లడించారు.

### వారిది చెత్త రాజకీయం..

విపత్కర సమయంలో చెత్త రాజకీయాలు చేయకుండా ప్రజాహితం కోసం పనిచేయాలని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. 'ఆపద సమయంలో కుట్రలు జరుగుతున్నాయి. అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలి. సహాయక చర్యలకు భంగం కలిగించి ప్రభుత్వానికి చెడ్డ పేరు తేవాలన్న కుట్రలు జరుగుతున్నాయి. ఇలాంటి వాటిని సహించేది లేదు' అన్నారు. మీడియా ప్రతినిధులు కూడా నిర్మాణాత్మకంగా వ్యవహరించాలని, తప్పుడు వార్తలు ప్రచారం చేయడం సమంజసం కాదని చంద్రబాబు హితవు పలికారు. పెద్దఎత్తున నీటి ట్యాంకులు తెప్పించి పరిసరాలు శుభ్రం చేస్తామని, మరో కంట్రోల్ రూమ్ కూడా ఏర్పాటు చేస్తామన్నారు. 'ఐదేళ్ల వ్యవస్థలన్నీ నిర్వీర్యం అయ్యాయి. అధికారులు పని చేయడం మానేశారు. ఇప్పటికే విధుల్లో నిర్లక్ష్యం వహించిన కొందరు అధికారులకు షోకాజ్ నోటీసులు కూడా పంపించాం. జక్కంపూడిలో ఓ అధికారిని సస్పెండ్ చేశాం. సరిగా పని చేయకపోతే ఎవరినీ ఉపేక్షించం. మంత్రులు కూడా సరిగ్గా పనిచేయకపోయినా చర్యలు తీసుకుంటామని చంద్రబాబు హెచ్చరించారు.

మానవతా దృక్పథం చూపాల్సిన సమయం..

మన కుటుంబ సభ్యులు ఒకరు చనిపోతే మనం ఎలా బాధపడతామో అధికారులు కూడా ప్రజల బాధల పట్ల అదేవిధంగా ఆలోచించాలని సీఎం సూచించారు. ఎన్నో ఘటనలు చూశాను. అందుకే నాకు బాధ కలిగింది. వర్షం పడి ప్రజలు ఇబ్బందుల్లో ఉంటే గుడ్లవల్లేరు కాలేజీలో సమస్య అంటూ మాట్లాడుతున్నారు. సిగ్గున్నవాళ్లెవరైనా ఇలా మాట్లాడతారా.? రాజకీయ ముసుగులో నేరస్తులుగా ఉండేవారు మా అటెన్షన్ డైవర్ట్ చేసి ప్రజల్ని ఇబ్బందులకు గురి చేయాలని చూస్తున్నారు. ప్రకాశం బ్యారేజీకి కొట్టుకొచ్చిన బోట్లపైనా విచారణ చేస్తాం. బోట్లు తగిలినచోట్ల పిల్లర్ దెబ్బతింది. ఫుడ్ పాయిజన్ చేస్తున్నారు. బాబాయ్‌ని చంపి నారాసుర రక్తచరిత్ర అని నాపై వార్తలు రాసిన వాళ్లపై ఇలాంటి అనుమానులు ఎందుకురావు.? తప్పులు జరగకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉంది. దుర్మార్గుల నుండి ప్రజల్ని కాపాడుకుని మనం ముందుకెళ్లాలి. ఏస్థాయిలో తప్పు జరిగినా ఉపేక్షించను. నిన్న, మొన్న కొందరు అధికారులు సరిగా పని చేయలేదు. ప్రజలు కట్టే పన్నుల నుండి జీతాలు తీసుకుంటున్నారని గుర్తుంచుకోవాలి. సమాజానికి తప్పుడు సంకేతాలు ఇచ్చి పరువు పోగొట్టుకోవద్దు. సమాజ హితం కోసం ప్రతి ఒక్కరూ మానవతా దృక్పథంతో పనిచేయాలని సీఎం చంద్రబాబు సూచించారు.

### 5 నిమిషాలు షో చేసి వెళ్లారు

నిన్న ఐదు నిమిషాలు జగన్ వచ్చి షో చేశారు. కనీసం ఒక్కరికైనా ఒక పొట్లం ఆహారమైనా అందించారా? ఒక్కరినైనా రక్షించారా.. కనీసం పలకరించారా? రాజకీయ వికృత చేష్టలకు పాల్పడటం ఎంతమాత్రం మంచిది కాదు. అంతర్జాతీయ డ్రగ్ మాఫియా డాన్ ఎస్కో బార్ కూడా జగన్‌లాగే వ్యవహరించేవారు. వీఆర్‌లో పెడితే పని చేయరా... జీతం తీసుకోవడం లేదా? ప్రజలుంటేనే మనం ఉంటాం. ప్రజలు ఇబ్బందుల్లో ఉంటే కొందరు మీనవేషాలు లెక్కిస్తున్నారు. నేను ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి, బాధితులకు సాయం అందించాలని ఆదేశించినా క్షేత్రస్థాయిలో కొందరు అధికారులు పని చేయడం లేదని బాధితులు చెప్తున్నారు. హుద్‌హుద్ సమయంలో చేసిన సేవలను నాడు ప్రధాని చూసి అభినందించారు. ఈ వరదలతో ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు ఇక్కడే ఉండి పని చేస్తున్నాం. మూడు రోజులు బిడ్డకు పాలు అందకపోతే ఏ తల్లిదండ్రులైనా బాధపడతారు. అందుకే మానవతా దృక్పంథంతో పని చేయాలని చెప్తున్నా. రేపటిలోగా సరిగా పని చేయని అధికారులు తీరు మార్చుకోకపోతే ఇక ఆ తర్వాత మీరే చూస్తారు' అని సీఎం చంద్రబాబు తీవ్ర స్వరంతో హెచ్చరించారు.

## నాలుగ్గంటలూ.. జేసీబీపైనే!

### వరద ప్రభావిత ప్రాంతాల్లో సీఎం చంద్రబాబు

గత మూడు రోజులుగా.. కృష్ణమ్మ వరదలో చిక్కుకున్న బాధితుల రక్షణ కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు అవిశ్రాంతంగా పని చేస్తున్నారు. మంగళవారం ఉదయం ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్ నుంచి మీడియాతో మాట్లాడిన అనంతరం.. నాలుగ్గంటలపాటు వరద ప్రభావిత ప్రాంతాల్లో సుడిగాలి పర్యటన సాగించారు. కాన్వాయ్, ఇతర వాహనాలు వెళ్లలేని పరిస్థితుల్లో జేసీబీ ఎక్కి వరద కాలనీల్లో పర్యటించి.. బాధితులకు సహాయ కార్యక్రమాలు సరిగ్గా అందుతున్నాయో లేదో పర్యవేక్షించారు. మధ్యాహ్న భోజనం కూడా చేయకుండా వరద ప్రాంతాల్లోనే ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటిస్తూ.. ప్రజల సంరక్షణ బాధ్యతలు నిర్వర్తించారు. జేసీబీ ఎక్కి వరద కాలనీల్లో పరిస్థితిని పరిశీలిస్తున్న సీఎం, అక్కడినుంచే తదుపరి చేపట్టాల్సిన పనులపై ఉన్నతాధికారులకు ఆదేశాలిచ్చారు. ఆహారం అందుతుందా లేదా? అని స్వయంగా అడిగి తెలుసుకుంటున్న ముఖ్యమంత్రి చంద్రబాబు.. ప్రజల నుంచి వచ్చే స్పందన ఆధారంగా చర్యలు ఉంటాయని వెల్లడించారు. జేసీబీపై స్వయంగా ఇళ్ల వద్దకు వెళ్లి బాధితుల నుంచి వివరాలు తెలుసుకుంటున్న సీఎం చంద్రబాబు. ముఖ్యమంత్రి ఏ ప్రాంతానికి చేరుకుంటారో చెప్పకపోవడంతో పాయింట్ టూ పాయింట్ సీఎం కాన్వాయ్ మారుతూ.. సీఎంను ఫాలో అవుతోంది.











చైతన్యరథం

### మంత్రి లోకేష్ పర్యవేక్షణలో..

# బాధితుల చెంతకే సాయం



- మంత్రులు, అధికారులతో లోకేష్ సమీక్షలు
- కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి సహాయ కార్యక్రమాల పర్యవేక్షణ
- పడవలు, హెలికాప్టర్లు, డ్రోన్ల ద్వారా ఆహారం, నీరు అందజేత
- కృష్ణాలో తగ్గుతున్న వరద

అమరావతి (చైతన్యరథం): విజయవాడలోని వరద ముంపు ప్రాంతాలతో పాటు, రాష్ట్ర వ్యాప్తంగా వరద బాధితులకు రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పర్యవేక్షణలో సహాయ కార్యక్రమాలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. మంత్రి లోకేష్ కమాండ్ కంట్రోల్ సెంటర్ నుండి సహాయ కార్యక్రమాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు ఆరు హెలికాప్టర్లు, 174 బోట్లు ద్వారా వరద బాధితులకు ఆహారం, మంచినీరు సరఫరా చేస్తున్నాయి. బోట్లు చేరుకోలేని ప్రాంతాలకు డ్రోన్ల ద్వారా ఆహారం, తాగునీరు, మందులు అందజేస్తున్నారు. వరద సహాయ చర్యల్లో భాగంగా మెరుగైన సేవల కోసం ప్రతీ డివిజన్‌కు ఒక శాసనసభ్యుడికి బాధ్యతలు అప్పగించారు. ఇప్పటికే వార్డులు వారీగా సహాయక చర్యలను సీనియర్ ఐఏఎస్ అధికారులు పర్యవేక్షిస్తున్నారు. విజయవాడ పరిధిలో వరద ముంపుకు గురైన 32 డివిజన్లలో సీనియర్ ఐఏఎస్ అధికారుల పర్యవేక్షణలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. విజయవాడలోని వాంబే కాలనీ, అజిత్ సింగ్ నగర్, జక్కంపూడి వైఎస్ఆర్ కాలనీ, న్యూ రాజీవ్ నగర్ ప్రాంతాల్లో ఉదయం నుంచి హెలికాప్టర్ల ద్వారా 55 వేల కిలోల ఆహారం, వాటర్ బాటిళ్లు, పండ్లు జార విడిచారు. విజయవాడ డివిజన్ పరిధిలో 70 పునరావాస కేంద్రాల్లో 14,452 మంది వరద బాధితులు ఆశ్రయం పొందుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా భారీ వరదల కారణంగా నిరాశ్రయులైన 43,417 మందిని 193 పునరావాస శిబిరాలకు తరలించి.. వారికి ఆహారం, తాగునీరు అందజేస్తున్నారు. మంగళవారం వరద బాధితులకు 3 లక్షలకు పైగా ఆహార పొట్లాలు పంపిణీ చేశారు. గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ విజ్ఞప్తి మేరకు జక్కంపూడి వైఎస్ఆర్ కాలనీకి ప్రత్యేక హెలికాప్టర్‌లో 2,500 ఆహార పొట్లాలు చేరవేశారు.

**మంత్రులు, అధికారులతో లోకేష్ సమీక్ష**

వరద సహాయ చర్యలపై కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, మంత్రులు వంగలపూడి అనిత, కొల్లు రవీంద్ర, కొలుసు పార్థసారథి, చీఫ్ సెక్రటరీ నీరబ్ కుమార్ ప్రసాద్, డీజీపీ ద్వారకా తిరుమలరావు, సీఎం స్పెషల్ సెక్రటరీ రవిచంద్ర, ఇంటిలిజెన్స్ డీజీ మహేష్ చంద్ర లడ్డాలతో మంత్రి నారా లోకేష్ సమీక్షించి బాధితులను అందుతున్న సాయం వివరాలు తెలుసుకున్నారు. వరద తగ్గుముఖం పడుతున్నందున సహాయ చర్యలను ముమ్మరం చేయాలని సూచించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని వైద్య, ఆరోగ్య శాఖ అధికారులను మంత్రి లోకేష్ కోరారు. విజయవాడ ముంపు ప్రాంతాల్లో 14 మెడికల్ రిలీఫ్ కేంద్రాల ద్వారా వైద్యసేవలు అందిస్తున్నామని అధికారులు తెలిపారు. హెలీకాప్టర్ ద్వారా 10వేల మెడికల్ కిట్ల పంపిణీకి ఏర్పాట్లు చేశామన్నారు. వరద సహాయ చర్యలపై మంత్రులు పయ్యావుల కేశవ్, కొండపల్లి శ్రీనివాస్, ఎంపీ కేశినేని చిన్ని, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ యాదవ్‌లతో సమన్వయం చేసుకుంటూ వరద సహాయక చర్యలను మంత్రి లోకేష్ పర్యవేక్షించారు.

**ఆహారం పంపిస్తున్న దాతలు**

మంత్రి లోకేష్ పిలుపుతో వరద సహాయ చర్యల్లో పాల్గొనేందుకు రాష్ట్రం నలు మూలల నుంచి 1200 మంది టీడీపీ కార్యకర్తలు విజయవాడ వచ్చి ముంపు బాధితులకు సేవలందించారు. కాగా టోల్ ఫ్రీ నంబర్ల ద్వారా వచ్చిన 4వేల మంది బాధితుల వినతులను కమాండ్ కంట్రోల్ యంత్రాంగం పరిష్కరించింది. విజయవాడ వరద బాధితుల కోసం రాష్ట్రం నలుమూలల నుంచి పలు సంస్థలు, దాతలు ఆహారాన్ని పంపిస్తున్నారు. గీతం విద్యాసంస్థల చైర్మన్, విశాఖ ఎంపీ భరత్ 50వేల మందికి, ఎన్ఆర్ఐ టీడీపీ ఆధ్వర్యంలో 25 వేల మందికి ఆహారం అందజేశారు. ద్వారకా తిరుమల వెంకన్న దేవస్థానం వారు 5 వేల పులిహోర ప్యాకెట్ల పంపించారు.

**2 లక్షల హెక్టార్లలో పంట నష్టం**

వరదల కారణంగా ఎన్ టి ఆర్ జిల్లాలో 49, ఏలూరు జిల్లాలో 23 చెరువులకు గండ్లు పడ్డాయి. రాష్ట్రవ్యాప్తంగా 2,851 కి.మీ. ఆర్ అండ్ బి రోడ్లు, 221 కి. మీ. పంచాయతీ రాజ్ రోడ్లు, 308 కి.మీ. మున్సిపల్ రోడ్ల దెబ్బతిన్నాయి. వరద ప్రభావిత ప్రాంతాల్లో 194మెడికల్ క్యాంపుల ద్వారా ఆరోగ్య సేవలు అందిస్తున్నారు. వరదల కారణంగా రాష్ట్రవ్యాప్తంగా 2,33,418 మంది రైతులకు చెందిన 2,00,888 హెక్టార్లలో పంటలకు నష్టం వాటిల్లింది.

**శాంతిస్తున్న కృష్ణా**

సోమవారం మధ్యాహ్నం ప్రకాశం బ్యారేజి చరిత్రలో అత్యధికంగా 11.47 లక్షల క్యూసెక్కుల వరద ప్రవాహం కొనసాగింది. అయితే కృష్ణా నదిలో వరద వేగంగా తగ్గుముఖం పడుతోంది. మంగళవారం రాత్రి 10గంటల సమయానికి ప్రకాశం బ్యారేజీనుంచి దిగువకు 6.61 లక్షల క్యూసెక్కులు నీరు వదులుతున్నారు.









# వరద బాధితులకు దాతల విరాళాలు

## మంత్రి లోకేష్‌కు చెక్కులు అందజేత

అమరావతి(చైతన్యరథం): వరద బాధితుల కోసం రాష్ట్రవ్యాప్తంగా పలువురు విరాళాలు ఇచ్చారు. ఈ మేరకు మంత్రి లోకేష్ కు మంగళవారం చెక్కులు అందజేశారు. మంగళగిరి నియోజకవర్గానికి చెందిన కళ్లం రాజశేఖర్ రెడ్డి రూ.10 లక్షలు, కొమ్మారెడ్డి కిరణ్ రూ.10 లక్షలు, పి. లక్ష్మీ వెంకటనారాయణ మూర్తి యాదవ్ దంపతులు 1.2 లక్షల విరాళం ఇచ్చారు. వీరితో పాటు ఏ.వీ రమణారెడ్డి రూ. 7 లక్షలు, ఒంగోలుకు చెందిన మేదరమెట్ల సుబ్బయ్య రూ. లక్ష, ఆలూరు కొండలరావ్ రూ.50 వేలు, ఆలూరి ఝాన్సీలక్ష్మీ రూ.50 వేలు చొప్పున విరాళం అందజేశారు. వరద బాధితుల కోసం ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ రమేష్ రూ. 5 లక్షలు విరాళం ఇచ్చారు.











# ఆపద్బాంధవుడు.. చంద్రన్న!



2013 జూన్‌లో చార్‌ధామ్ యాత్రలకెళ్లి వరదల్లో చిక్కుకుని తిండి, నీళ్లులేక తెలుగు యాత్రికులు అలమటించారు. నాడు చంద్రబాబు ప్రతిపక్ష నేతగా వున్నారు. ఆ సమయంలో కేవలం ప్రభుత్వంపై విమర్శ చేసి కూర్చోలేదు. ఉత్తరాఖండ్‌లోని డెహ్రాడూన్ బాధితుల క్యాంపునకు వెళ్లి బాధితులకు ధైర్యం చెప్పారు. అప్పటికి తెలుగుదేశం పార్టీ 9 ఏళ్లుగా ప్రతిపక్షంలో ఉంది. పార్టీ ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉంది. అయినా చంద్రన్న ప్రత్యేక విమాన ఖర్చు భరించి 186మంది తెలుగు యాత్రికులని డెహ్రాడూన్ నుంచి శంషాబాద్ విమానాశ్రయానికి తరలించారు. నారా లోకేష్ విమానాశ్రయానికి చేరుకున్న బాధితులకు స్వాగతం పలికి, ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసి వారిని గమ్యస్థానాలకు చేర్చారు. లక్షల కోట్ల ఆస్తి కలిగిన నేటి ప్రతిపక్ష నేత జగన్ వరద బాధితులకు సహాయం చేయకపోగా, కంటిమీద కునుకు లేకుండా బాధితుల్ని ఆదుకుంటున్న చంద్రబాబుపై, ఆయన నివాసంపై, అమరావతిపై విషం కక్కుతున్నారు.

2022 మార్చిలో యుద్ధం వలన ఉక్రెయిన్లో 1481 మంది తెలుగు విద్యార్థులు చిక్కుకునిపోయారు. చంద్రన్న ప్రతిపక్షనేతగా జగన్ ప్రభుత్వంపై విమర్శలకు పరిమితం కాలేదు. టీడీపీ ఎన్నారై విభాగం ద్వారా ఉక్రెయిన్‌లో చిక్కుబడిపోయిన 1481మంది విద్యార్థుల వివరాలను సేకరించి కేంద్ర మంత్రి జై శంకర్‌కు పంపారు. తెలుగు విద్యార్థులు రాష్ట్రాలకు చేరేవరకు కృషి చేశారు.

2022 జులైలో గోదావరి వరదల్లో వందకుపైగా లంక గ్రామాలు జల దిగ్బంధానికి గురయ్యాయి. ప్రజలకు తిండి లేదు. తల దాచుకోవడానికి చోటు లేదు. మూడు రోజులు విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో వేలాదిమంది అంధకారంలో బిక్కుబిక్కున బతికారు. అధికారుల జాడ లేదు. అప్పటి ముఖ్యమంత్రి జగన్ ఏరియల్ సర్వే పేరుతో గాల్లో తిరిగి వెళ్లిపోయాడు. వరద బాధితులకు అప్పటి తెలంగాణ ప్రభుత్వం రూ.10 వేలిస్తే.. జగన్ ఇచ్చింది కేవలం రూ.2 వేలు మాత్రమే. ప్రతిపక్ష నేతగా చంద్రబాబు బాధిత ప్రజల వద్దకెళ్లి ధైర్యం చెప్పారు. చంద్రబాబు పిలుపు మేరకు టీడీపీ నేతలు, కార్యకర్తలు వరద బాధితులకు లక్షల రూపాయల విలువ చేసే ఆహారం, కూరగాయలు, వస్త్రాలు, త్రాగు నీరు అందించారు. జగన్‌రెడ్డి వాలంటీర్లు వున్నా గోదావరి వరద బాధితులకు సహాయం అందించలేదు.

2019 సెప్టెంబర్‌లో గోదావరిలో 5 లక్షల క్యూసెక్కుల వరద పారే సమయంలో వైకాపా నేతల ప్రోద్భలంతో బోటు యాత్రకు జగన్ ప్రభుత్వ అధికారులు నిబంధనలకు విరుద్ధంగా అనుమతించారు. వరద ఉధృతికి కచ్చులూరి వద్ద బోటు బోల్తా పడి 39మంది ప్రాణాలు కోల్పోయారు. సహాయ చర్యలు వారాల తరబడి జాప్యం చేశారు. అప్పటి ముఖ్యమంత్రి జగన్ గాల్లో ఏరియల్ సర్వే చేసి వెళ్లిపోయాడు. ఈయన నేడు విజయవాడ వరదలపై చంద్రబాబుపై విషం కక్కుతున్నాడు.

2018 అక్టోబర్‌లో సంభవించిన తిత్లీ తుఫాను ప్రభావానికి శ్రీకాకుళం జిల్లా చిగురుటాకులా వణికిపోయింది. చంద్రన్న నిద్రాహారాలు మాని తుఫాను బాధితులకు సహాయమందించేందుకు పని చేశారు. ప్రభుత్వం, పార్టీ యంత్రాంగాన్ని కదిలించి బాధితుల్ని శరవేగంగా ఆదుకున్నారు.

2014 అక్టోబర్‌లో సంభవించిన హుద్‌హుద్ దెబ్బకు విశాఖ నగరం పూర్తిగా ధ్వంసమైంది. 200 కి.మీ వేగంతో పెనుగాలులు వీచాయి. కరెంట్ లేదు. ఫోన్లు పని చేయలేదు. ప్రజలు ఇళ్లల్లోనే బందీలయ్యారు. 1904వ సంవత్సరం నుంచి విశాఖ కేంద్రంగా తుఫానులురాగా వాటన్నింటిలోకీ భయంకరమైనది హుద్‌హుద్ తుఫాను. ఈ విపత్తుని జయించటానికి నాటి ముఖ్యమంత్రి చంద్రబాబు 9 రోజులపాటు విశాఖలోనే మకాం వేసి పరిస్థితిని సాధారణ స్థితికి తెచ్చారు. విశాఖను పునర్నిర్మించారు.



-గురజాల మాల్యాద్రి
చైర్మన్, టీడీపీ నాలెడ్జ్ సెంటర్

2009లో తుంగభద్ర వరదలకు కర్నూలు దెబ్బతింది. ప్రతిపక్ష నేతగా చంద్రబాబు ఒక్క రోజులోనే ముప్పైవేల మంది బాధితులకు సాయం అందించారు. నాటి ప్రభుత్వంపై లేని పోని విమర్శలు చేయలేదు. నిర్మాణాత్మక సూచనలు చేశారు.

2001లో గుజరాత్, మహారాష్ట్ర భూకంప బాధితులకు చంద్రబాబు ఇతోధిక సాయం అందించారు.

1996 ఒరిస్సా తుఫాను బాధితుల్ని చీకట్లోనుంచి వెలుగులోకి తేవడానికి చంద్రబాబు ప్రభుత్వం మన విద్యుత్ ఉద్యోగుల్ని పంపి అక్కడి విద్యుత్ వ్యవస్థని పునరుద్ధరించింది.

చంద్రబాబు ఆపద్బాంధవుడు -బాధితుల్ని ఆదుకునేందుకు ఆయనకు వయస్సు అడ్డంకికాదు. నిద్రాహారాలు లెక్క చేయరు. బాధితుల్ని ఆదుకోవడానికి ఉదారంగా సహాయం చేస్తారు. ప్రభుత్వాధినేతగా ప్రభుత్వ నిధులు ఖర్చు చేయడంతో సరిపుచ్చుకోరు. ప్రతిపక్షంలో ఉన్నా అదేతీరుతో ఆదుకుంటారు. ఆయనే కాదు ఆయన శ్రీమతి భువనమ్మ ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా అన్నమయ్య డ్యామ్ బాధిత కుటుంబాలని ఆదుకుంది. గోదావరి వరదల సమయంలోను ఎన్టీఆర్ ట్రస్ట్ తన సేవలందించింది.

తండ్రి బాటలో తనయుడు లోకేష్ కూడా ఆపన్నులను ఆదుకోవడంలో ఆదర్శంగా వున్నారు. ఉపాధి కోసం గల్ఫ్ దేశాలకు వెళ్లి అక్కడ నకిలీ ఏజెంట్ల చేతిలో చిక్కుకుని దుర్భర జీవితం గడుపుతున్న వారిని లోకేష్ కాపాడుతున్నారు. దుబాయ్‌లో చిక్కుకుని నరకం చూసిన అంబేద్కర్ కోనసీమ జిల్లావాసి వీరేంద్ర తనను రక్షించాలని ఏపీ మంత్రి లోకేష్‌ను సామాజిక మాధ్యమం ఎక్స్‌ద్వారా వేడుకున్నారు. మంత్రి లోకేష్ చొరవతో బాధితుడు హైదరాబాద్ చేరుకున్నారు. ప్రాణాలతో తిరిగి వస్తానని అనుకోలేదని బాధితుడు వీరేంద్ర తెలిపారు. నకిలీ ఏజెంట్ల చేతిలో మోసపోయి వివిధ దేశాల్లో చిక్కుకున్న వారిని లోకేష్ స్వస్థలాలకు చేరుస్తున్నారు. కువైట్‌లో చిక్కుకున్న అన్నమయ్య జిల్లా చింతపర్తికి చెందిన శివను, ఒమన్‌లో చిక్కుకున్న మామిడి దుర్గ అనే మహిళకు సైతం వారి స్వస్థలాలకు రప్పించేందుకు సహాయం చేసి మంత్రి నారా లోకేశ్ అండగా నిలిచారు.

ఆపన్నులకు ఆచరణాత్మక సహాయం చేయకపోగా విష ప్రచారాలు, శవ రాజకీయాలు, కుట్రలు చేసే జగన్ తన పద్ధతి మార్చుకోకపోతే ప్రజాగ్రహానికి మరింత గురికాక తప్పదని గుర్తుంచుకోవాలి.

# దటీజ్.. సీబీఎన్!

కృష్ణమ్మ ఉగ్రరూపాన్ని చూసి కంగారుపడలేదు. పోటెత్తిన వరదను చూసి చలించలేదు. ప్రజలు చీకట్లోతు కష్టాల్లోవుంటే తాను గట్టున ఉండలేకపోయాడు. ముంచెత్తిన వరదకు ఎదురెళ్లాడు. నాయకుడిగా ప్రజల సంరక్షణే తన బాధ్యతంటూ.. కటిక చీకట్లలో సైతం కాళ్లరిగేలా తిరిగాడు. జోరున వాన కురుస్తున్నా.. కాళ్లకింద వరద విసిరికొడుతున్నా.. తను కనిపిస్తే ప్రజలు ధైర్యంగా ఉంటారన్న తెగింపు చూపించాడు. ఒక్కరు కూడా వరదపాలవ్వడానికి వీల్లేదన్న శాసనం తనకు తనే రాసుకున్నాడు. కాళ్ల కిందున్నది వరదా.. బురదా అన్నది చూడలేదు. వరదలో చిక్కుకున్న ప్రజలను గట్టుకు చేర్చాలన్న తపన తప్ప మరేం చూసుకోలేదు. బాధితులు కడుపు నిండిందో లేదోనన్న ఆలోచనే తప్ప.. తన కడుపు ఎండిపోతుందని ఆలోచించలేదు. భయంతో నిద్రలేని రాత్రులు గడుపుతున్న వరద బాధితుల గుండె జారిపోకుండా.. కంటిమీద కునుకు మర్చిపోయి రేయింభవళ్లు వాళ్లమధ్యే గడిపాడు. తాను ముఖ్యమంత్రినన్న విషయం చూసుకోలేదు. తన కాన్వాయ్ ఎక్కడుందో పట్టించుకోలేదు. బాధితులంతా బయటకు వచ్చేవరకూ తానూ ఓ వరద బాధితుడేనన్నట్టు.. విస్తృత పర్యటనలు సాగించిన ముఖ్యమంత్రి చంద్రబాబు గెలిచాడు. మొన్నటి ఎన్నికలలో సాధించిన విజయంకంటే.. వేలాది ప్రాణాలకు ఊపిరినాన్నిచ్చిన ఇదీ అసలు గెలుపు. ప్రకృతి వైపరీత్యాల నుంచి ప్రజలకు రక్షణ కవచం నిర్మించడం.. సీఎం చంద్రబాబుకు కొత్త కాదు. ఆయన రాజకీయ జీవితంలో ప్రభుత్వాధినేతగాను, ప్రతిపక్ష నేతగానూ.. ఎన్నో ఉపద్రవాల నుంచి ప్రజలకు రక్షణ కల్పించిన ఉక్కుమనిషి -చంద్రబాబు. గత 72 గంటల సమయంలో -పెను ఉత్పాతం నుంచి ప్రజా రాజధాని ప్రాంతాన్ని కాపాడుకుని.. ముఖ్యమంత్రి అంటే ఇలా ఉండాలని మరోసారి నిరూపించారు ఏపీ సీఎం చంద్రబాబు. ఇలాంటి సందర్భాల్లోనే -దటీజ్ చంద్రబాబు అనకుండా ఉండలేం.

72 గంటల క్రితం. భారీ వర్షాల నేపథ్యంలో ఉప్పొంగిన కృష్ణమ్మ ఉగ్ర రూపానికి విజయవాడ విలవిల్లాడిపోయింది. వరదల్లో చిక్కుకుని విజయవాడ సహా పరిసర ప్రాంతాల ప్రజలు చీకట్లోతు కష్టాల్లో పడ్డారు. కూడు, గూడు, గుడ్డ.. సర్వం కోల్పోయి నిరాశ్రయులయ్యారు. ఆ క్షణంలోనే -క్రైసిస్ మేనేజ్‌మెంట్‌ను ఔపోసన పట్టిన సీఎం చంద్రబాబు క్షణం ఆలోచించలేదు. కంటిముందు ముఖ్యమంత్రి కనిపించడమే.. కష్టాల్లోవున్న ప్రజలకు కొండంత ధైర్యమని భావించారు. వరద పరిస్థితికి ఏమాత్రం వెరవకుండా.. బధిత ప్రజల వద్దకు వెళ్లిపోయారు. 'నేనున్నా, అధైర్య పడొద్దని' ధైర్యం చెబుతూనే.. తన అనుభవాన్ని రంగరించి 'మిషన్ సీబీఎన్'ను ఆపరేట్ చేసి విజయం సాధించారు. కంటిమీద కునుకులేకుండా.. భోజనం కూడా చేయకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్న విధానాన్ని తక్కువ చేసి చెప్పలేం. తానే స్వయంగా ముంపు ప్రాంతాల్లో కలియతిరుగుతూ వరద బాధితులకు భరోసా ఇస్తున్నారు. గత మూడు రోజుల నుంచి వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటిస్తున్నారు. వరద నీటిలోనే నడుచుకుంటూ బాధితుల వద్దకు వెళు న్నారు. వారిని పరామర్శించి అండగా ఉంటామని.. అధైర్యం పడొద్దని భరోసా ఇస్తున్నారు. సమీక్షల మీద సమీక్షలు నిర్వహిస్తూ.. మంత్రులు, ఉన్నతాధికారులకు బాధ్యతలు అప్పగించి -ఆపరేషన్ ఫ్లడ్ మిషన్‌ను చంద్రబాబు నడిపించిన విధానానికి హ్యాట్సాఫ్ చెప్పకుండా ఉండలేం.

## 7.49కోట్ల మందికి ఫ్లడ్ అలెర్ట్ మెసేజ్‌లు

**ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడి**

భారీ వర్షాలు, వరదలు సమయంలో ఏపీ అలెర్ట్ ద్వారా 7.49 కోట్లమందికి ఫ్లడ్ అలెర్ట్ మెసేజ్‌లు పంపినట్టు ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది. మంగళవారం రాత్రి వరద పరిస్థితి సమాచారాన్ని మీడియాకు విడుదల చేసింది. ఈమేరకు వరదల్లో చిక్కుకుని క్లిష్టపరిస్థితుల్లోవున్న 21మందిని హెలికాఫ్టర్స్ ద్వారా రక్షించినట్టు వెల్లడించింది. భారీ వరద కారణంగా ఇప్పటి వరకూ 149 పశువులు, 59,848 కోళ్లు మరణించాయని, 11968 వేల పశువులకు వ్యాక్సిన్ అందించామని పేర్కొంది. 12 విద్యుత్ సబ్ స్టేషన్లు దెబ్బతిన్నాయని, అధిక వర్షాల కారణంగా 2851 కిమీ పొడవున ఆర్ అండ్ బి రోడ్లు దెబ్బతిన్నట్టు వెల్లడించింది. అలాగే, 180243 హెక్టార్లలో వరి, 17645 హెక్టార్లలో ఉద్యాన పంటలు నీట మునిగాయని పేర్కొంది. 221 కిమీ మేర పంచాయతీ రహదారులు దెబ్బతిన్నాయని, 78 మైనర్ ఇరిగేషన్ చెరువులకు గండ్లు పడ్డాయని వెల్లడించింది. మంగళవారంనాటి పరిణామాల్లో 6 హెలికాప్టర్ల ద్వారా 4870 కేజీల ఆహారాన్ని వరద బాధితులకు అందించినట్టు వెల్లడించింది.

చైతన్యరథం



# ఇంకా వరదనీటిలోనే...

## నెమ్మదిగా తేరుకుంటున్న విజయవాడ ◆ ప్రభుత్వం ముమ్మర సహాయక చర్యలు

విజయవాడ (చైతన్య రథం): ఏపీలో వరద ప్రభావం తగ్గుముఖం పట్టింది. గత 48 గంటల్లో ప్రభుత్వ సహాయక చర్యలు ముమ్మరం కావడంతో.. మూడురోజులుగా యాతనపడిన బాధితులు ఇప్పుడిప్పుడే తేరుకుంటున్నారు. విజయవాడలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటిస్తూనే.. వరద పరిస్థితి, పునరావాస కార్యక్రమాలను సీఎం చంద్రబాబు క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తున్నారు. ఎప్పటికప్పుడు యంత్రాంగాన్ని అప్రమత్తం చేస్తూ బాధితులకు సహాయం అందిస్తున్నారు. వాహనాలు వెళ్లలేని చోటికి సాంకేతికత సాయంతో ఆహారం పంపిణీ చేస్తున్నారు. దీనికోసం డ్రోన్లు, హెలికాప్టర్ల సాయం తీసుకుంటున్నారు. మరోవైపు వరద బాధితుల సహాయార్థం పలువురు సినీ పరిశ్రమకు చెందిన వారితోపాటు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలు విరాళాలు ఇచ్చేందుకు ముందుకొస్తున్నారు.

### బాధితులకు అండగా నిలవాలి: చంద్రబాబు

వరద బాధితుల సమస్యల పరిష్కారానికి అన్ని చర్యలూ చేపట్టామని ఏపీ సీఎం చంద్రబాబు ప్రకటించారు. కొన్నిచోట్ల ఆహారం అందలేదన్న ఫిర్యాదులు వస్తున్నాయని, అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించేది లేదని హెచ్చరించారు. వరద బాధితుల కష్టాలు అర్థం చేసుకుని మానవతా దృక్పథంతో బాధ్యతలు నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. విజయవాడ కలెక్టరేట్ వద్ద మీడియాతో మాట్లాడుతూ.. కష్ట సమయంలో బాధితులకు అందరూ అండగా నిలవాలని కోరారు. ఏవిధంగా సహకారం అందించగలిగితే అలా చేయూత అందించాలన్నారు. ప్రభుత్వం తరపున చేయాల్సిందంతా చేస్తామని స్పష్టం చేశారు.

### బ్యారేజీ పటిష్టం: కన్నయ్యనాయుడు

ప్రకాశం బ్యారేజీ గేట్లను ఇంజినీరింగ్ నిపుణుడు, జలవనరుల శాఖ సలహాదారు కన్నయ్యనాయుడు పరిశీలించారు. బ్యారేజీ గేట్ల నిర్వహణకు నిర్మించిన అయిస్ట్ బ్రిడ్జి ఎక్కి పరిశీలించారు. రెండుగేట్లు స్వల్పంగా దెబ్బతిన్నట్లు గుర్తించారు. బ్యారేజీ పటిష్టంగా ఉన్నట్లు నిర్ధరించారు. గేట్లు ఎత్తడం, మూయడం కోసం ఏర్పాటు చేసిన మెకానిజం, మోటార్ యంత్రాల పనితీరును తెలుసుకున్నారు.

### 500కు పైగా రైళ్ల రద్దు..

తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు, వరదల కారణంగా మరికొన్ని రైళ్లు రద్దయ్యాయి. తాజాగా 28 రైళ్లను రద్దు చేయగా, కొన్నింటిని దారి మళ్లించినట్లు దక్షిణ మధ్య రైల్వే ప్రకటించింది. వర్షాల కారణంగా సోమవారం వరకు 496 రైళ్లు రద్దు కాగా.. 152 సర్వీసులను దారి మళ్లించారు. తాజాగా 28 రైళ్లు రద్దు చేశారు. దీంతో మొత్తం 500కు పైగా రైళ్లు రద్దయినట్లయింది. వీటిలో సికింద్రాబాద్-విశాఖ వందేభారత్, విశాఖ-సికింద్రాబాద్ వందేభారత్, నాందేడ్ సంబల్‌పూర్ నాగావళి ఎక్స్‌ప్రెస్, చెన్నై సెంట్రల్- హౌరా మెయిల్, చెన్నై సెంట్రల్ విశాఖపట్నం ఎక్స్‌ప్రెస్, విశాఖ- నాందేడ్ ఎక్స్‌ప్రెస్ ఉన్నాయి.

### కరెంట్ పునరుద్ధరణకు రెండు రోజులు!

విజయవాడలోని అజిత్ సింగ్‌నగర్ పరిసర కాలనీల్లో వీలున్నచోట్ల ఆస్కా లైట్లు (మొబైల్ టవర్‌లైట్లు) ఏర్పాటు చేయాలని ఇంధన శాఖ నిర్ణయించింది. దీంతోపాటు జనరేటర్ల ద్వారా వీధిదీపాలకు విద్యుత్ సరఫరా చేస్తోంది. ముందుజాగ్రత్త చర్యగా వరద ప్రభావిత ప్రాంతాల్లో రెండురోజుల క్రితమే అధికారులు కరెంట్ నిలిపేశారు. పునరుద్ధరణకు మరో రెండు రోజులు పట్టే అవకాశముంది. కరెంటు ఇస్తే ప్రమాదాలకు ఆస్కారముందని, ఎర్తింగ్ లోపాలు ఉన్నట్లయితే ఇళ్లలోకి చేరిన వరద కారణంగా ప్రజలు విద్యుత్ షాక్‌కు గురయ్యే ప్రమాదముందని అధికారులు చెబుతున్నారు.

### బ్యారేజీకి తగ్గుముఖం పట్టిన వరద

ప్రకాశం బ్యారేజీలో వరద ప్రవాహం గంటగంటకూ తగ్గుతోంది. 11.43 లక్షలనుంచి 8.19 లక్షల క్యూసెక్కులకు తగ్గింది. బ్యారేజీనుంచి కాల్వలకు 500 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. మరోవైపు గేట్లకు అడ్డుగావున్న బోట్లను తొలగించేందుకు అధికారులు చర్యలు చేపడుతున్నారు. దీనికోసం కాకినాడ నుంచి నిపుణుల రప్పించే ప్రయత్నం చేస్తున్నారు. ప్రకాశం బ్యారేజీ వద్ద ప్రస్తుతం రెండో ప్రమాద హెచ్చరిక కొనసాగుతోంది.

### దాతల కోసం పాయింట్ ఏర్పాటు

విజయవాడలో వరద బాధితులను ఆదుకునేందుకు ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో నిర్దేశిత పాయింట్ ఏర్పాటు చేశారు. స్వచ్ఛందంగా ఆహారం ఇవ్వాలనుకునే దాతల కోసం ప్రభుత్వం ఈ పాయింట్ ఏర్పాటు చేసింది. దీనికోసం ఐఏఎస్ అధికారి మన్జీరును 79067 96105 నెంబరులో సంప్రదించాలని ప్రభుత్వం ప్రకటించింది.







# నిర్విరామంగా.. నిర్విఘ్నంగా..!!

విజయవాడ వరద ముంపు ప్రాంతాల్లో సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. రౌండ్ ద క్లాక్ పరిస్థితిని సమీక్షిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు.. వరద నివారణ, సహాయ కార్యక్రమాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. వార్డుల వారీగా మంత్రులు, ఐఏఎస్, ఐపీఎస్‌స్థాయి అధికారులు సహాయక చర్యల్లో నిమగ్నమయ్యారు. విపత్తుల సంస్థలోని కంట్రోల్ రూమ్‌నుంచి 24 గంటలూ 8మంది ఐఏఎస్ అధికారులు నిరంతరం పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు. 6 హెలికాప్టర్లు, డ్రోన్స్ ద్వారా ఆహారం,నీరు, పాలు, పండ్లు, బిస్కెట్స్, మెడిసిన్ బాధితులకు పంపిణీ చేస్తున్నారు. బాధితుల ప్రాథమిక అవసరాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోన్న ప్రభుత్వం, సహాయక చర్యల్లో అధికార యంత్రాంగానికి ఎప్పటికప్పుడు ఆదేశాలిస్తోంది. మంగళవారం ఉదయానికి 43417 మందిని పునరావాస కేంద్రాలకు తరలిస్తే.. 197 వైద్యశిబిరాలను నిర్వహిస్తోంది. సహాయక చర్యల్లో 48 ఎన్డీఆర్ఎఫ్ బృందాలు నిర్విరామ సేవలు అందిస్తున్నాయి.

హెలికాప్టర్ల ద్వారా ఆహారాన్ని జారవిడిచే కార్యక్రమాన్ని అధికారులు ముమ్మరం చేశారు. వాయుసేనకు చెందిన హెలికాప్టర్ల ద్వారా ఆహారం, తాగునీరు, మందులను పంపిణీ చేస్తున్నారు. సింగ్‌నగర్, అంబాపురం, వాంబే కాలనీ, రాజరాజేశ్వరిపేట, మిల్క్ ప్రాజెక్టు తదితర ప్రాంతాల్లో హెలికాప్టర్ల ద్వారా ఆహారాన్ని వాయుసేన సిబ్బంది అందిస్తున్నారు. మరోవైపు విజయవాడలో వరద క్రమంగా తగ్గుముఖం పడుతోంది. యనమలకుదురులోని పలు కాలనీల్లోని ఇళ్లలో నీరు తగ్గింది. దీంతో స్థానికులు తిరిగి ఇళ్లలోకి చేరుకుంటున్నారు. సింగ్‌నగర్‌లో వరద ప్రభావం తగ్గేందుకు మరింత సమయం పట్టే అవకాశముందని అధికారులు చెబుతున్నారు. ప్రకాశం బ్యారేజీకి కొంతమేర వరద తగ్గడంతో లంక గ్రామాలు ఊపిరి పీల్చుకున్నాయి. ప్రకాశం బ్యారేజీ వద్ద రెండో ప్రమాద హెచ్చరిక కొనసాగుతోంది. బుడమేరులోనూ వరద ప్రభావం తగ్గింది. విజయవాడలోని అనేక ప్రాంతాల్లో విద్యుత్ లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. విద్యుత్ పునరుద్ధరణకు మరింత సమయం పట్టే అవకాశముంది.

విజయవాడ వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు వేగవంతమయ్యాయి. సీఎం చంద్రబాబు ఆదేశాలతో మరో 200 మంది ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బలగాలు రంగంలోకి దిగాయి. సహాయక చర్యల కోసం బయటనుంచి కూలీలను కూడా తరలిస్తున్నారు.





విజయవాడలోని వివిధ ప్రాంతాల్లోని వరద బాధితులకు విజయవాడ క్రెడాయ్ సంస్థ తయారు చేయించిన ఆహార పొట్లాలు, మంచినీటిని మంగళవారం ఉదయం నుంచి హెలికాప్టర్ ద్వారా అందిస్తోన్న ఎన్డీఆర్ఎఫ్ బృందాలు.






బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావంతో కురిసిన భారీ వర్షాల వల్ల విజయవాడలో ముంపుకు గురైన పలు ప్రాంతాల్లోని వరద బాధితులకు హెలికాప్టర్ ద్వారా ఆహారము, త్రాగునీరు, బిస్కెట్లు, పాలు, వంటి పదార్థాలను గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయంలో భారత వాయుసేన ప్రత్యేక హెలికాప్టర్లలో పంపిణీకి సిద్ధం చేస్తున్న అధికారులు.





రామవరప్పాడు కండ్రిక రింగ్ రోడ్డు మధ్యలో ఎస్ఎస్ రెడ్డి కాలనీ, గుణదల, రోడ్డు నెంబర్1లో హెలికాప్టర్ ద్వారా వరద బాధితులకు ఆహారం అందిస్తున్న దృశ్యం. పాత రాజరాజేశ్వరీ పేటలో... నేవీ హెలీకాప్టర్స్ ద్వారా ఆహార పొట్లాల పంపిణీ. వరద బాధితుల వద్దకు ట్రాక్టర్ నడుపుకుంటూ వెళ్లిన మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి అక్కడి పరిస్థితిని సమీక్షించారు. రామవరప్పాడు కండ్రిక రింగ్ రోడ్డు మధ్య వరద బాధితులకు ఆహారం స్వయంగా అందించారు.

# గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే వరద ముంపు

**- బుడమేరును గత ప్రభుత్వం పట్టించుకోలేదు**

**- డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్**



అమరావతి(చైతన్యరథం): విజయవాడ నగరం బుడమేరు వరద ముంపునకు గురికావటం ప్రకృతి విపత్తు అని, ప్రభుత్వం వచ్చిన మూడు నెలలకే ఈ విపత్తు జరగటం దురదృష్టకరమని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. విపత్తు నిర్వహణ కమిషనర్ కార్యాలయంలో మంగళవారం మీడియాతో పవన్ మాట్లాడుతూ ఈ ముప్పునకు బుడమేరును గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడమే కారణమన్నారు. బుడమేరుకు సంబంధించిన నిర్వహణ పనులను గత ప్రభుత్వం చేయలేదన్నారు. ఎగువ ప్రాంతాల్లో పడ్డ వానలతో మనకు వరద ముంచెత్తింది. గత ప్రభుత్వం ఔట్ లెట్స్ మీద దృష్టి పెట్టలేకపోయింది. వరద తగ్గగానే ఫ్లడ్ కెనాల్స్ ఏర్పాటు చేసే విషయమై చర్చిస్తాం. వరద బాధితుల కోసం 262 ప్రత్యేక టీమ్ లు ఏర్పాటు చేశాం. 176 పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశాం. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో అందరం సహాయ కార్యక్రమాల్లో నిమగ్నమయ్యాం. 72 గంటలుగా నిద్ర కూడా లేకుండా అధికారులు అందరూ పని చేస్తున్నారు. విపత్తు తలెత్తగానే ప్రభుత్వం సత్వరమే స్పందించి ఎఫెక్టివ్ గా పని చేసింది. ఇప్పటి వరకు 12 మంది చనిపోయారు. వారి కుటుంబాలకు నా ప్రగాఢ సంతాపం. ముఖ్యమంత్రి సహాయ నిధికి నా వంతుగా రూ.కోటి విరాళం అందిస్తున్నాను. ప్రజలు సహాయం కోసం 112, 1070, 18004250101 ఫోన్ చేయవచ్చునని పవన్ తెలిపారు.

***అందుకే నేను పర్యటించలేదు***

వరద ప్రభావిత ప్రాంతాల్లో తాను పర్యటించకపోవడంపై వస్తున్న విమర్శలపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్పందించారు. నేనూ పర్యటించాలని అనుకున్నా.. నా వల్ల సహాయక చర్యలకు ఆటంకం కలుగుతుందేమోనని భావించి వెళ్లలేదు. నా పర్యటన సహాయపడేలా ఉండేలా తప్ప అదనపు భారం కాకూడదు. నేను రాలేదని కొందరు నిందలు వేస్తారు. అంతే తప్ప ఇంకేం ఉండదు. విపత్తు సమయంలో నిందల కంటే ప్రజాసేవ చేయడమే ముఖ్యం.. అని పవన్ అన్నారు.

## పవన్ రూ.1 కోటి విరాళం

అమరావతి (చైతన్యరథం): వరద బాధితుల సహాయార్థం సీఎం సహాయ నిధికి డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కోటి రూపాయల విరాళం ప్రకటించారు. బుధవారం సీఎం చంద్రబాబును కలిసి కోటి రూపాయల విరాళం అందిస్తానని పవన్ తెలిపారు.

# మంచిమనసు చాటుకున్న బాలయ్య

***- తెలుగురాష్ట్రాలకు రూ.50 లక్షల చొప్పున విరాళం***



హైదరాబాద్: హిందూపురం ఎమ్మెల్యే, సినీ నటుడు నందమూరి బాలకృష్ణ మరోసారి తన మంచి మనసును చాటుకున్నారు. వరద బాధితుల సహాయార్థం తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సహాయ నిధికి రూ.50లక్షలు చొప్పున కోటి రూపాయల విరాళం ప్రకటించారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. 50 ఏళ్ళ క్రితం మా నాన్నగారు నా నుదుటిన దిద్దిన తిలకం ఇంకా మెరుస్తూనే ఉంది. ఇప్పటికీ నా నట ప్రస్థానం సాగుతూనే ఉంది. వెలుగుతూనే ఉంది. తెలుగు భాష ఆశీస్సులతో, తెలుగుజాతి అభిమాన నీరాజనాలతో పెనవేసుకున్న బంధం ఇది. ఈ రుణం తీరనిది. ఈ జన్మ మీకోసం.. మీ ఆనందం కోసం. నా ఈ ప్రయాణంలో సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. ప్రస్తుతం తెలుగు నేలను వరద ముంచెత్తుతోంది. ఈ విపత్కర పరిస్థితులలో బాధాతప్త హృదయంతో ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ.50 లక్షలు, తెలంగాణ ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ.50 లక్షలు నా బాధ్యతగా బాధిత ప్రజల సహాయార్థం విరాళంగా అందిస్తున్నాను. రెండు రాష్ట్రాలలో మళ్లీ సాధారణ పరిస్థితులు నెలకొనాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నానని బాలకృష్ణ పేర్కొన్నారు.

***రూ.50 లక్షల చొప్పున విరాళం జూనియర్ ఎన్టీఆర్, మహేష్ విరాళం***

మరోవైపు రెండు తెలుగు రాష్ట్రాలకు సినీ నటుడు జూనియర్ ఎన్టీఆర్ రూ. 50 లక్షల చొప్పున కోటి రూపాయల విరాళం ప్రకటించారు. అదే విధంగా తెలుగు రాష్ట్రాల్లో వరద సహాయక చర్యలకు తెలంగాణ, ఏపీకి రూ.50 లక్షల చొప్పున హీరో మహేష్ బాబు విరాళం ప్రకటించారు. తెలుగు రాష్ట్రాలు వరద పరిస్థితి నుంచి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కష్ట సమయంలో సమాజానికి మనవంతుగా సహాయపడదామని పిలుపు ఇచ్చారు.

హీరో సిద్ధు జొన్నలగడ్డ రెండు రాష్ట్రాలకు రూ. 15 లక్షల చొప్పున రూ.30 లక్షలు, మరో హీరో విష్వక్సేన్ రూ. 5 లక్షల చొప్పున రూ.10 లక్షల విరాళం ప్రకటించారు.

దర్శకుడు త్రివిక్రమ్, నిర్మాతలు రాధాకృష్ణ, నాగవంశీ సంయుక్తంగా రూ.25 లక్షల చొప్పున రూ.50 లక్షల విరాళం, దర్శకుడు వెంకీ అట్లూరి. రూ. 5 లక్షల చొప్పున రూ.10 లక్షల విరాళం ప్రకటించారు.

నిర్మాత అశ్వినీదత్ ఇప్పటికే ఏపీ సీఎం సహాయనిధికి రూ.25 లక్షలు విరాళం ప్రకటించిన విషయం తెలిసిందే.

# నెల్లూరు టీడీపీ ఎంపీ రూ.కోటి విరాళం

అమరావతి(చైతన్యరథం): ఏపీలో వరద బీభత్సం పట్ల, వరద బాధితులకు సాయం చేసేందుకు పెద్ద మనసుతో నెల్లూరు టీడీపీ ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ముందుకు వచ్చి రూ.1 కోటి విరాళం ప్రకటించారు. ఈ మేరకు తన సతీమణి వేమిరెడ్డి ప్రశాంతితో కలిసి విజయవాడలో సీఎం చంద్రబాబుకు మంగళవారం రూ.1 కోటి రూపాయల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా వేమిరెడ్డి దంపతులను చంద్రబాబు అభినందించారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు కూడా పాల్గొన్నారు. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఇటీవల ఎన్నికల్లో నెల్లూరు లోక్ సభ స్థానం నుంచి టీడీపీ అభ్యర్థిగా ఘనవిజయం సాధించగా, ఆయన భార్య ప్రశాంతి రెడ్డి నెల్లూరు జిల్లా కోవూరు అసెంబ్లీ స్థానం నుంచి టీడీపీ అభ్యర్థిగా గెలుపొందారు.







విజయవాడలో ముంపు ప్రభావిత ప్రాంతాల్లోని బాధితులకు భారత వాయుసేన హెలికాప్టర్లలు, డ్రోన్స్ ద్వారా తాగునీరు, బిస్కెట్లు, ఆహార పదార్థాలు, మందులను పంపిణీ చేస్తున్నారు. వరద ప్రభావిత ప్రాంతాలలోని బాధితులకు సేవలు అందించేందుకు ఏడు భారత వాయుసేన, నేవీ హెలికాప్టర్లు నిరంతరం పనిచేస్తున్నాయి.





# వరద ముంపులో మహిళ ప్రసవం

**తల్లీబిడ్డను క్షేమంగా తరలించిన విజయవాడ సీపీ**



అజిత్ సింగ్ నగర్, డాబా కొట్ల సెంటర్ సమీపంలో ఓ మహిళ ప్రసవించగా, సమాచారం అందుకున్న విజయవాడ నగర పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు స్వయంగా బోటులో వెళ్ళి, తల్లీబిడ్డను క్షేమంగా బయటకు తీసుకొచ్చి, సురక్షిత ప్రాంతానికి తరలించారు. అప్పుడే పుట్టిన బిడ్డని సురక్షితంగా తీసుకుని వచ్చిన అధికార యంత్రాంగానికి ప్రజలు అభినందనలు తెలిపారు.

వరద ఉధృతి తగ్గే వరకు సహాయక చర్యలు

# ముంపు ప్రాంతాల్లో పరిస్థితిని చక్కదిద్దుతున్నాం



- ప్రతి ఇంటికీ అల్పాహారం, ఆహార పొట్లాలు
- వాటర్ ట్యాంకుల ద్వారా తాగునీటి సరఫరా
- సాధారణ స్థితికి వచ్చే వరకు నిరంతరం పనిచేస్తాం
- ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ వెల్లడి

అమరావతి(చైతన్యరథం): వరద ప్రాంతాల్లో పరిస్థితిని చక్కదిద్దుతున్నామని, జన జీవనం సాధారణ పరిస్థితికి తీసుకువచ్చేందుకు రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోందని ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ వెల్లడించారు. వరద ప్రాంతాల్లో సహాయ చర్యలను సమీక్షిస్తున్న ఆయన మంగళవారం ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్ వద్ద మీడియాతో మాట్లాడారు. రెండురోజులుగా వరదలు విజయవాడ నగరాన్ని ముంచేసిన పరిస్థితి నుంచి ఇప్పుడు ఇప్పుడే చాలా ప్రాం తాలు వరద ప్రభావం నుంచి బయటపడుతున్నాయని వివరించారు. ముఖ్యమంత్రి నుంచి ఆదేశాలతో మంత్రులు వివిధ ప్రాంతాల్లో పర్యటించి సహాయ చర్యల్లో పాల్గొంటున్నారని తెలిపారు. నగరం మూడువైపుల నుంచి బుడమేరు, మున్నేరు, కృష్ణా నది నుంచి వరద నీరు వచ్చి చేరడంతో 178 సచివాలయం ప్రాంతాలు మునిగిపోయాయని, 170 ప్రాంతా లలో రెస్క్యూ ఆపరేషన్ ద్వారా సహాయక చర్యలు చేపట్టినట్లు వివరించారు. ప్రతి ఇంటికీ ఆహారం అందేలా ప్రతి సచివాలయానికి ఒక అధికారిని నియమించినట్లు చెప్పారు. ఉద యం నుంచి 6.50 లక్షల అల్పాహార పొట్లాలు, మధ్యాహ్నం 8.20 లక్షల ఆహార పొట్లాలు పంపిణీ చేసినట్టు చెప్పారు. సాయంత్రం ఐదు గంటల నుంచి 8.50 లక్షల ఆహార పొట్లాలు పంపిణీ ప్రారంభించినట్లు వివరించారు. తాగునీటి సరఫరాను పెంచుతూ అన్ని జిల్లాల నుంచి వాటర్ ట్యాంకులను నగరానికి తీసుకువస్తున్నామని పేర్కొన్నారు. సీఎం ఆధ్వర్యంలో వివిధ బృందాలు చురుకుగా పనిచేస్తున్నాయని చెప్పిన మంత్రి వరద బాధిత ప్రాంతాల్లో ఎప్పటికప్పుడు పాలు, నీరు, ఆహారం అందిస్తున్నట్లు తెలిపారు. వరద ఉధృతి తగ్గే వరకు ఈ సహాయక చర్యలు కొనసాగుతాయని వెల్లడించారు.

ప్రతి ఇంటి తలుపు తట్టి ఇప్పుడు సాయం చేస్తున్నామని, మంత్రి నారా లోకేష్ రాత్రి 2 గంటల వరకు సమీక్ష చేయడంతో పాటు మరలా ఉదయం ఆరు గంటలకే తిరిగి సహాయ చర్యల్లో పాల్గొంటున్నారని వివరిం చారు. ఈ రెండు మూడురోజులు బాధితుల కోసం నిరంతరం పనిచేస్తామని తెలిపారు.

ఏపీ, తెలంగాణకు

# రూ.1 కోటి చొప్పున హెరిటేజ్ విరాళం

- ప్రకటించిన నారా భువనేశ్వరి



అమరావతి(చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల వరద బాధితులకు కోటి రూపాయల చొప్పున విరాళం ఇస్తున్నట్లు సీఎం చంద్రబాబు సతీమణి, హెరిటేజ్ ఫుడ్స్ లిమిటెడ్ వైస్ చైర్‌పర్సన్, ఎండీ నారా భువనేశ్వరి మంగళ వారం ప్రకటించారు. రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సహాయ నిధికి కోటి రూపాయల చొప్పున ఇవ్వనున్నట్లు తెలిపారు. సంక్షోభ సమ యాల్లో మన ప్రజలకు అండగా ఉండేదుకు ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. ఇటీవల ఆంధ్రప్రదేశ్, తెలంగాణల్లో వరదలు తీవ్ర నష్టం కలిగించాయి. అనేక మంది జీవితాలు ప్రభావితమయ్యాయి. ముంపు బాధితులకు సాయపడేందుకు, దెబ్బతిన్న ప్రాంతాల పునర్నిర్మాణంలో రాష్ట్ర ప్రయత్నాలకు తమ వంతు మద్దతు ఇచ్చేందుకు ఆ విరాళం ప్రకటించామన్నారు.

## ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వరద బాధితులకు ఆహారం పంపిణీ

ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం విజయవాడ సింగ్ నగర్‌లో వరద బాధితులకు ఆహారం పంపిణీ జరిగింది. బాధితులకు భోజనం, మజ్జిగ సరఫరా చేశారు. ఇళ్ల నుంచి బయటకు రాలేని వృద్ధుల వద్దకే ఎన్టీఆర్ ట్రస్ట్ వాలంటీర్లు నేరుగా వెళ్లి ఆహారాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ బ్రాహ్మణ సాధికార సమితి రాష్ట్ర అధ్యక్షులు బుచ్చిరాంప్రసాద్, రామకృష్ణ(ఎన్టీఆర్ ట్రస్ట్), రాపర్ల మురళి(ఎన్ఆర్ఐ టీడీపీ), ఎన్టీఆర్ ట్రస్ట్ వాలంటీర్లు, తెలుగుదేశం పార్టీ శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుంది



- సహాయక చర్యల్లో 10 హెలికాప్టర్లు, మరబోట్లు
- ఐపీఆర్, గృహనిర్మాణ మంత్రి కొలుసు పార్థసారథి
- కృష్ణలంక ప్రాంతంలో మరబోటులో ప్రయాణం
- ఆహార పొట్లాలు, వాటర్ బాటిళ్ల పంపిణీ

అమరావతి(చైతన్యరథం): వరద బాధితులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని, అన్ని విధాలుగా ఆదుకుంటుందని సమాచార పౌర సంబంధాలు, గృహనిర్మాణ మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. మంగళవారం విజయవాడ నగర పాలక సంస్థ పరిధిలోని కృష్ణలంక ప్రాంతంలోని 15,16 డివిజన్‌లలో రామలింగేశ్వరనగర్, గీతానగర్ కట్ట తదితర ప్రాంతాలలో పర్యటించి బాధితులతో మాట్లాడి అందుతున్న సహాయక చర్యల గురించి తెలు సుకున్నారు. 15వ డివిజన్ రామలింగేశ్వరనగర్‌లో ఎమ్మెల్యే గద్దే రామోహన్‌రావుతో కలిసి బాధితులకు ఆహారం, తాగునీరు అందచేశారు. మంత్రి వెంట ఏలూరు ఎమ్మెల్యే బి.రాధా కృష్ణ, గోపాలపురం ఎమ్మెల్యే వెంకటరాజు తదితరులు పాల్గొన్నారు. చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా వరదలు సంభవించాయని, ముఖ్యమంత్రి చంద్రబాబు, రాష్ట్ర ప్రభుత్వం ముందు చూపుతో పెద్ద నష్టాన్ని నివారించగలిగామని తెలిపారు. నగరంలోని వరద బాధితులను ఆదుకుని అవసరమైన సహాయక చర్యలను చేపట్టడానికి ప్రభుత్వం 10 హెలికాప్టర్లు, వందలాది మరబోట్లను ఉపయోగిస్తోందని చెప్పారు. బాధితులకు హెలికాప్టర్ల ద్వారా ఆహారం, తాగునీరు అందిస్తున్నామని, వరద నీటిలో చిక్కుకున్న వారికి బోట్ల ద్వారా అందిస్తున్నట్టు వివరించారు. వరద తగ్గిన తరువాత నష్టం అంచనా వేసి ప్రభుత్వ పరంగా సహాయాన్ని అందచేస్తామని పేర్కొన్నారు. రామలింగేశ్వరనగర్ సమీపంలోని కోటినగర్ వరద నీటిలో చిక్కుకున్న బాధితుల వద్దకు మంత్రి మరబోటులో వెళ్లి ఆహారం, తాగునీరు స్వయంగా అందించారు. ఈ కాలనీలో మూడురోజుల నుంచి వరద నీరు ఉండిపోవడంతో బయటకు రాలేకపోతున్నామని బాధితులు మంత్రికి వివరించారు. మంత్రి పార్థసారథి స్వయంగా తన వ్యక్తిగత నిధులు రూ.20 వేలు వెచ్చించి మరబోటులో స్వయంగా వచ్చి ఆహారం, తాగునీరు అందించటంతో బాధితులు సంతృప్తి వ్యక్తం చేశారు. మంత్రి వెంట ప్రత్యేక అధికారి, కర్నూలు జిల్లా ఎస్పీ బిందుమాధవ్, రొండి కృష్ణయాదవ్, బొప్పన, భవ కుమార్ పాల్గొన్నారు.



# జల దిగ్బంధంలో చిక్కుకున్న జనం వద్దకు మంత్రి జనార్ధన్ రెడ్డి

- స్వయంగా ట్రాక్టర్లో ఆహారం తీసుకెళ్లిన మంత్రి
- బాధితులకు అందుతున్న సహాయక చర్యల పర్యవేక్షణ



విజయవాడ(చైతన్యరథం): జల దిగ్బంధంలో చిక్కు కున్న ప్రాంతాల్లో రాష్ట్ర రోడ్లు,భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాలశాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి మంగళవారం పర్యటించారు. ఎలాంటి ఆడంబరాలు లేకుండా, మంత్రిలా దర్పం ప్రదర్శించకుండా ఓ సహాయకుడిలా ఆపదలో ఉన్న ప్రజలను ఓదార్చారు. విజయవాడలోని పాయకాపురం, కండ్రిగ మెయిన్ రోడ్డు ప్రాంతాల్లోని 61, 62, 63, 64 డివిజన్లలో మూడు రోజులుగా నీళ్ల మధ్యలోనే ఉంటూ ప్రాణాన్ని అరచేతిలో పెట్టుకుని బిక్కుబిక్కుమంటున్న ప్రజలకు మంత్రి జనార్ధన్ రెడ్డే స్వయంగా ట్రాక్టర్ లో భోజనా లు, మంచినీళ్లు, పాలు, మందు బిళ్లలు తీసుకెళ్లారు. ప్రజలందరికీ తానే స్వయంగా భోజనం ప్యాకెట్లు, పాలు, మందులు అందజేశారు. భయాందోళనలో ఉన్న ప్రజలకు మేమున్నామంటూ ధైర్యం చెప్పారు. జల దిగ్బంధంలో నుండి పునరావాస కేంద్రాలకు వచ్చి సుర క్షితంగా ఉండాలని ప్రజలను మంత్రి కోరారు. అదేవి ధంగా తక్షణ అవసరాల గురించి ప్రజలతో స్వయంగా మాట్లాడి తెలుసుకున్నారు. వాటిని అందించేందుకు మంత్రి యంత్రాంగాన్ని ఆదేశించారు. ఉదయం నుండి మంత్రి పాయకాపురం, కండ్రిగ ప్రాంతాల్లో ముంపు బాధితులకు అందుతున్న సహాయక చర్యలను ఎప్పటి కప్పుడు పర్యవేక్షించారు. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, స్థానిక సిబ్బంది, ఉన్నతాధికారులను ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ జలదిగ్బంధంలో ఉన్న ప్రజలను ఒడ్డుకు చేర్చి, వారిని పునరావాస కేంద్రాలకు పంపారు. 61వ వార్డు నుండి 64వ వార్డు వరకు అన్ని ప్రాంతాల్లో ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది సహాయంతో మంత్రి పర్యటించారు. హెల్ప్ లైన్ నంబర్లను ప్రజలకు అందించి ఏ అవసరమున్నా సంబంధిత అధికారులకు ఫోన్ చేయాలని ప్రజలకు తెలిపారు. అదేవిధంగా సంబంధిత అధికారులు కూడా ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండాలని, ఎక్కడా ఎలాంటి జాప్యం లేకుండా ప్రజలకు సహాయసహకారాలు అందించాలని ఆదేశించారు. ఎక్కడైనా జాప్యం కనిపిస్తే సహించేది లేదని హెచ్చరించారు.

# విపత్తుల్లోనూ చెత్తరాజకీయాలా..

- ఐదేళ్లు బుడమేరును గాలికొదిలేసి ఇప్పుడు బురద జల్లుతున్న జగన్
- జనం ఇబ్బందులు పట్టవు, విషప్రచారమే జగన్ ధ్యేయం
- వైసీపీ నేతల అక్రమ తవ్వకాల వల్లే బుడమేరుకు గండ్లు
- చంద్రబాబు ఇంటికోసం బుడమేరు గేట్లు ఎత్తారనటం జగన్ అజ్ఞానం
- సీఎం చంద్రబాబు వల్లే యుద్ధప్రాతిపదికన సహాయ చర్యలు
- అమరావతిపై తప్పుడు ప్రచారాలు సిగ్గుచేటు
- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా ధ్వజం



అమరావతి (చైతన్యరథం): దొంగే.. దొంగా దొంగా అన్నట్లుగా జగన్ తీరు ఉందని... గత ఐదేళ్ళ బుడమేరును గాలికొదిలేసిన జగన్ నేడు ప్రభుత్వంపై బురద చల్లేందుకు రావడం సిగ్గుచేటని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు. గత ప్రభుత్వంలో బకాసురుల్లా ఇసుకను బొక్కి బుడమేరుకు గండ్లు కొట్టారని.. నేడు బెజవాడ ప్రజల కన్నీటి వ్యథకు వైసీపీ నేతలే ప్రధాన కారణమని పల్లా ధ్వజమెత్తారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ విపత్తుల సమయాల్లో ప్రజా హితం కోసం పనిచేయాలి కానీ చెత్త రాజకీయాలు చేయటం తగదని మండిపడ్డారు. ఇంకా వైసీపీ మత్తులోనే ఉన్న కొందరు అధికారులు ప్రజలు ఇబ్బందుల్లో ఉన్నా కూడా సహాయ చర్యల్లో నిర్లక్ష్యం వహించటం క్షమించరాని నేరమన్నారు. ముంపు ప్రాంతాలకు వచ్చిన జగన్ ప్రజలకు సాయం చేయకపోగా రాజకీయ బురద చల్లి వెళ్లాడని పల్లా దుయ్యబట్టారు. విపత్తుల సమయంలో బాధితుల పక్షాన జగన్ ఒక్కరోజు కూడా నిలబడలేదు. ఐదేళ్ల పదవీకాలంలో సాయంత్రం 5 తరువాత ఒక్క రోజు కూడా బయటకు రాలేదు. గత ఐదేళ్లలో ప్రజల క్షేమం కోసం జగన్ ఒక్క ప్రెస్‌మీట్ కూడా పెట్టలేదని పల్లా విమర్శించారు.

**జగన్ కుటిలబుద్ధిని జనం గమనిస్తున్నారు**

విజయవాడను బుడమేరు వరద ముంచెత్తితే సీఎం చంద్రబాబు కలెక్టరేట్‌లోనే బసచేసి బస్సులో నివాసం ఉంటూ నేరుగా బాధితుల వద్దకు వెళ్లి వారి కష్టాలను తెలుసుకుని వారి కన్నీళ్లను తుడుస్తుంటే జగన్ ఓర్వలేకపోతున్నాడు. జగన్ కుటిల బుద్ధిని ప్రజలు గమనిస్తున్నారు. విమర్శలు చేస్తే అవి నిర్మాణాత్మకంగా ఉండాలి. అంతే కానీ తప్పుడు ప్రచారం చేస్తారా? ముఖ్యమంత్రే స్వయంగా బాధిత ప్రాంతాల్లో ఉన్నారు కాబట్టి యంత్రాంగం యుద్ధ ప్రాతిపదికన అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారం వలన 10 ఎన్డీఆర్ఎఫ్ టీమ్‌లతో తక్షణ సహాయ చర్యలు చేపట్టారు. అయినా వైసీపీ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఒక ముఖ్యమంత్రిగా ప్రజలకోసం చంద్రబాబు పడుతున్న తపన మాకు గర్వకారణంగా ఉంది. ఎన్డీఆర్ఎఫ్ టీమ్‌లు, హెలికాప్టర్లు, పడవలు తీసుకువచ్చి నిరంతరం బాధితుల పక్షాన నిలబడి సీఎం చంద్రబాబు భరోసా కల్పిస్తున్నారు. ఇది అందరూ హర్షించాల్సిన విషయం. ముఖ్యమంత్రితో పాటు మంత్రులు, ఎమ్మెల్యేలు, టీడీపీ నేతలు అందరూ బాధితులకు సహాయం చేస్తున్నారు. జగన్ రెడ్డి విమర్శలు చేసేప్పుడు ఆలోచించాలి. జగన్ రెడ్డి అధికారంలో ఉన్నప్పుడు ప్రజలు ఇబ్బందుల్లో ఉంటే నాలుగుగోడల మధ్యనే ఉన్నారు తప్పించి, ఏనాడూ బయటకు రాలేదు. ఒకవేళ వచ్చినా పరదాలు చాటున తిరిగి చెట్లు నరికించారు.. వేల సంఖ్యలో పోలీసుల పహారాను పెట్టుకుని తిరిగారు. అలాంటి నేతలు.. చంద్రబాబుపై తప్పుడు విమర్శలు చేస్తారా? చంద్రబాబు నివాసం మునిగిపోకూడదని బుడమేరు నీరు మళ్లించారని నీచంగా అబద్ధాలు చెబుతారా? అసలు బుడమేరు కట్టలు కోతకు గురి అవ్వడానికి వైసీపీ హయాంలో జరిగిన అక్రమ తవ్వకాలే కారణం. విజయవాడకు రిటైనింగ్ వాల్ టీడీపీ హయాంలోనే పూర్తి చేశారు. అదే నేడు ప్రజలను కాపాడింది. అమరావతిపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారు. కృష్ణానదిలో 11.5లక్షల క్యూసెక్‌ల నీరు వచ్చినా అమరావతిలో ఎక్కడా నీరు చేరలేదు. గత ఐదేళ్లు అమరావతిపై అనేక ఆరోపణలు చేశారు. ఇప్పుడూ అవే చేస్తున్నారు. వాటిని ప్రజలు గమనిస్తున్నారు. స్వర్ణాంధ్రప్రదేశ్ నిర్మాణంలో చంద్రబాబు పాత్ర కీలకంగా ఉంటుంది. తప్పుడు ప్రచారాలు చేస్తున్న వైసీపీని తిరిగి లేవకుండా ప్రజలే భూస్థాపితం చేస్తారని పల్లా అన్నారు.

## జన్మదిన వేడుకలు జరుపుకోవడం లేదు

**- స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు**



అమరావతి (చైతన్యరథం): కృష్ణా నది వరదల విపత్తు నేపథ్యంలో బుధవారం తన జన్మదిన వేడుకలు జరుపుకోవడం లేదని ఏపీ అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఆయనొక ప్రకటన విడుదల చేశారు. కృష్ణా నది వరదల కారణంగా ఎన్టీఆర్, కృష్ణా, గుంటూరు జిల్లాల్లో అపార నష్టం జరిగిందన్నారు. దీంతో యావత్ ఆంధ్రప్రదేశ్ తీవ్ర విషాదంలో కూరుకుపోయిందన్నారు. ఇటువంటి దుఃఖ సమయంలో జన్మదిన వేడుకలు జరుపుకోవడం సబబుకాదని, అందుకే నేటి వేడుకలకు దూరంగా ఉంటున్నానని స్పీకర్ తెలియజేశారు. జన్మదిన శుభాకాంక్షలు తెలపడానికి అభిమానులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు తనను కలవొద్దని కోరారు. తీవ్ర దుఃఖంలో ఉన్న వరద బాధితులకు సాయం చేయాలని స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఆ ప్రకటనలో కోరారు.

## అందరికీ ఆహారం, నీళ్లు అందాలి

- అధికారులకు మంత్రి డోలా స్పష్టీకరణ
- పునరావాస కేంద్రాల పరిశీలన
- జగన్ బురద రాజకీయాలు చేస్తున్నారని మండిపాటు



అమరావతి(చైతన్యరథం): వరద ప్రభావిత ప్రాంతాల్లో మంత్రి డా.డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి పర్యటన మంగళవారం పర్యటించారు. ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం మండలం మూలపాడు, కొండపల్లి, విజయవాడలోని చిట్టినగర్‌లో పునరావాస కేంద్రాలను మంత్రి పరిశీలించారు. బాధితులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ఆహారం,మంచినీళ్ల పారిశుద్ధ్యం సమస్య లేకుండా చూడాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ఆహారం, నీళ్లు అందలేదని ఏ ఒక్కరి నుంచి ఫిర్యాదు రాకూడదన్నారు. ప్రజలు వరదల్లో ఉంటే జగన్ బురద రాజకీయాలు చేయడం సిగ్గుచేటని మండిపడ్డారు. ప్రకాశం బ్యారేజ్ గేట్లకు బోట్లు అడ్డుపడడం వెనుక వైసీపీ కుట్ర ఉందని అనుమానం వ్యక్తం చేశారు. వరదల గురించి మాట్లాడే నైతిక అర్హత జగన్‌కి లేదని దుయ్యబట్టారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో ప్రజా సమస్యలపై జగన్ ఏనాడు ఇంటి నుంచి బయటికి రాలేదని గుర్తుచేశారు. ప్రజలు 11 సీట్లకే పరిమితం చేసినా బుద్ధి తెచ్చుకోకుండా నీతిమాలిన రాజకీయాలు చేస్తున్నారని జగన్‌పై మంత్రి డోలా ధ్వజమెత్తారు.

## ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల కార్యక్రమం వాయిదా

అమరావతి (చైతన్యరథం): సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా రాష్ట్రస్థాయిలో ఈ నెల 5న మంగళగిరి సీకే కన్వెన్షన్‌లో ఏర్పాటు చేసిన ఉపాధ్యాయ దినోత్సవం, ఉత్తమ ఉపా ధ్యాయ పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేశారు. వాతావ రణం అనుకూలించకపోవడం, ముఖ్యమంత్రి, మంత్రులు, రాష్ట్ర, జిల్లా స్థాయి అధికారులు వివిధ జిల్లాల్లో వరద బాధితుల సహాయ కార్యక్రమాల్లో ఉండటం, పురస్కార గ్రహీతల రవాణా ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని రాష్ట్రస్థాయిలో నిర్వహించాల్సిన కార్యక్రమాన్ని వాయిదా వేయడం జరిగిందని పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ వి.విజయరామ రాజు ఒక ప్రకటనలో తెలిపారు. మళ్లీ ఎప్పుడు నిర్వహించేది త్వరలో వెల్లడిస్తామని చెప్పారు.

## వరద బాధితులకు సాయానికి అకౌంట్ నెంబర్లు, హెల్ప్‌లైన్ పాయింట్

అమరావతి(చైతన్యరథం): వరద బాధితులకు స్వచ్ఛందంగా ఆహారం ఇవ్వదలచిన దాతల కోసం విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో నిర్దేశిత పాయింట్ ఏర్పాటు చేశారు. ఇందుకు సంబంధించి ఐఏఎస్ అధికారి మనజీర్‌ను 7906796105 ఫోన్ నెంబ రులో సంప్రదించవచ్చు. వ్యక్తిగత ధన సహాయం చేయదల్చిన దాతలు ఆన్‌లైన్‌లో దిగువ బ్యాంకు ఖాతాలకు జమచేయవచ్చు. స్టేట్ బ్యాంక్ సీఎంఆర్ఎఫ్ అకౌంట్ నెంబరు: 38588079208, ఏపీ సెక్రటేరియట్, వెలగపూడి బ్రాంచ్, ఐఎఫ్ఎస్‌సీ కోడ్: ఎస్‌బీఐఎన్ 0018 884, యూనియన్ బ్యాంక్ సీఎంఆర్ఎఫ్ అకౌంట్ నెంబరు: 11031010 0029039, ఏపీ సెక్రటేరియట్, వెలగపూడి, ఐఎఫ్ఎస్‌సీ: యూబీఐ ఎన్00830798 ఖాతాలను ఏర్పాటు చేసింది.

## వర్ల శాంసన్ మృతి టీడీపీకి తీరని లోటు

**- పల్లా శ్రీనివాస్ సంతాపం**

*అమరావతి(చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య సోదరుడు వర్ల శాంసన్ (84) మృతి పార్టీకి తీరనిలోటని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ అన్నారు. మంగళవారం పిడుగురాళ్లలో దివంగతులైన శాంసన్ ఆత్మకు శాంతి కలగాలని దేవుని ప్రార్థిస్తున్నానన్నారు. తెలుగుదేశంపార్టీ ఆవిర్భావం నుండి పార్టీ కోసం శాంసన్ విశేష కృషి చేశారు. పార్టీలోని వివిధ విభాగాల్లో సేవలందించారు. శాంసన్ మృతి పట్ల సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, వర్ల రామయ్య కుటుంబ సభ్యులు, సోదర, సోదరీమణులకు పల్లా శ్రీనివాస్ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.*

## చిట్టచివరి బాధితుడికీ ప్రభుత్వ సాయం

- ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్
- వరద ప్రాంతాల్లో సహాయక చర్యలు



విజయవాడ(చైతన్యరథం): వరదల్లో చిక్కుకున్న విజయవాడ నగరంలో చిట్టచివరి బాధితు డికీ ప్రభుత్వ సాయం అందించేలా పనిచేస్తున్నామని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు మంగళవారం విజయ వాడ పశ్చిమ నియోజకవర్గంలో భవానిపురం, హౌసింగ్ బోర్డు కాలనీలలో క్షేత్రస్థాయిలో విజయవాడలో వరద పరిస్థితిని ఆయన పర్యవేక్షించారు. 42, 40వ డివిజన్ల ఇన్‌చార్జిగా సీఎం చంద్రబాబు ఆయనను నియమించారు. ఈ మేరకు డివిజన్‌లలో విస్తృతంగా పర్యటించి సహాయక చర్యలను పర్యవేక్షించారు. ఒంగోలు నుంచి తీసుకువచ్చిన 30 వేల పులిహోర బాక్స్‌లు, 20 వేల వాటర్ బాటిళ్లు, 15 వేల బిస్కెట్ ప్యాకెట్లను బాధితులకు అందజే శారు. వరద నీటిలో చిక్కుకున్న కుటుంబాలకు ఆహార పొట్లాలు స్వయంగా అందేలా సమన్వయం చేస్తున్నారు. వరద బాధితులకు ఆహారం, తాగునీటి ప్యాకెట్లు అందుతున్న తీరుపై స్వయంగా పర్యవేక్షించారు. వరద బాధితుల ఇళ్ల వద్దకు వెళ్లి వివరాలు తెలుసుకున్నారు. రానున్న 24 గంటల్లో విజయవాడలో ముంపులో ఉన్న ప్రతిఒక్కరికీ ఆహారం, నీళ్లు, పాలు, ఔషధాలతో పాటు ఇతర సౌకర్యాలు ఎక్కడా లోటు లేకుండా కల్పిస్తామన్నారు. డివిజన్ల వారీగా పడవలు, ట్రాక్టర్ల ద్వారా వాటిని సరఫరా చేస్తున్నామని వివరించారు. ఎవరైనా అనారోగ్యంతో బాధ పడుతుంటే వారి కోసం ప్రత్యేకంగా బోటు ఏర్పాటు చేసి ఆస్పత్రికి తరలిస్తున్నామని చెప్పారు. 24 గంటల్లోపు విజయవాడలో సాధారణ స్థితి నెలకొనే విధంగా అధికార యంత్రాంగం చంద్రబాబు నేతృత్వంలో చురుగ్గా పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్ర మంలో జనసేన జిల్లా అధ్యక్షుడు షేక్ రియాజ్, స్థానిక టీడీపీ ఇన్‌చార్జి బేగ్, భవానీపురం మాజీ కార్పొరేటర్ యెదుపాటి రామయ్య, టీవీ శ్రీరామమూర్తి, కొరాడ నాగేశ్వరావు, సింగరాజు రాంబాబు, కామేపల్లి శ్రీనివాసరావు, ఎద్దు శశికాంత్ భూషణ్, బండారు మదన్, మేడికొండ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

**బాధితులకు భరోసా ఇస్తూ..**

## ముంపు ప్రాంతాల్లో మంత్రి సంధ్యారాణి పర్యటన



విజయవాడ(చైతన్యరథం): విజయవాడలో వరద ముంపునకు గురైన ప్రాంతాల్లో మంత్రి గుమ్మిడి సంధ్యారాణి మంగళవారం తెల్లవారు జామునుంచే పర్యటన ప్రారంభించారు. వరద బాధితులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి ఇబ్బందులు తెలుసుకున్నారు. నగరంలోని 18,19,20 డివిజన్లలోని వరద ప్రభావిత ప్రాంతాలలో పర్యటించి బాధితులను పరామర్శించారు. అవసరమైన సాయాన్ని అందచేశారు. దాణా లేక ఆకలితో అలమటిస్తున్న పశువులను చూసి అధికారులతో మాట్లాడి దాణా ఏర్పాటు చేయించారు. రాణి గారి తోటలో నీట మునిగిన 150 ఇళ్ళ బాధితులతో మాట్లాడి ధైర్యం చెప్పారు. 20వ డివిజన్ రణదేవ్ నగర్‌లో 250 ఇళ్లు నీట మునిగిన బాధిత కుటుంబాలను కలిసి ధైర్యంగా ఉండాలని, సీఎం చంద్రబాబు, తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.



## వరద తగ్గేవరకూ ప్రభుత్వం అండగా ఉంటుంది

- హోంమంత్రి వంగలపూడి అనిత స్పష్టీకరణ
- అందరికీ ఆహారం, నీరు అందిస్తాం
- చంద్రబాబు ముందుచూపు, అనుభవంతో ప్రాణ నష్టం నివారించగలిగాం
- ముంపు ప్రాంతాల్లో ట్రాక్టర్‌పై వెళ్లి ఆహారం పంపిణీ చేసిన మంత్రి

అమరావతి(చైతన్యరథం): ముంపు తగ్గి సాధారణ పరిస్థితులు నెలకొనేవరకూ వరద బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు. ఆకలిదప్పులకు ఆస్కారం లేకుండా ప్రతి ఒక్కరినీ కాపాడుకుంటామని ఆమె స్పష్టం చేశారు. మంగళవారం ఉదయం నుంచే మంత్రి అనిత విజయవాడలోని భవానీపురం, లలితానగర్ ప్రాంతాల్లో ముంపు ప్రాంతాల్లో తిరుగుతూ ప్రజలకు ఆహార పొట్లాలు, నీరు పంపిణీ చేశారు. ఇప్పటికీ మోకాళ్లలోతు పైన నీరు నిలిచి ఉండడంతో ట్రాక్టర్ పైన ప్రయాణం చేస్తూ ఆ కాలనీ వాసులకు ఆహారం పంచారు. చిన్నారులు, మహిళలు, ప్రత్యేక ఇబ్బందికర పరిస్థితులున్న వారి వివరాలు అడిగి తెలుసుకున్నారు. చంద్రబాబు ముందుచూపు, అనుభవంతో ప్రాణ నష్టం లేకుండా బయటపడగలిగామన్నారు. నీరు అధికంగా ఉన్న ప్రాంతాలను గుర్తించి డ్రోన్లు, హెలికాప్టర్ల ద్వారా ఆహారం అందించడంపైన ప్రభుత్వం దృష్టి పెట్టిందన్నారు. ఆమెతో పాటు గనుల శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా పాల్గొన్నారు.

# బాధితులందరికీ సాయం అందేలా ఏర్పాట్లు

- ❑ ఆహారం, తాగునీరు కొరత లేదు
- ❑ వరద తగ్గాక పారిశుద్ధ్యంపై దృష్టి
- ❑ అదనంగా 10 వేల మంది సిబ్బందిని రప్పించాం
- ❑ మంత్రి నారాయణ వెల్లడి



విజయవాడ(చైతన్యరథం): వరద ముంపు ప్రాంతాల్లో బాధితులందరికీ ఆహారం అందేలా ఏర్పాట్లు చేశామని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖల మంత్రి పీ నారాయణ తెలిపారు. వరద సహాయక చర్యలపై మంగళవారం ఆయన ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్ వద్ద మీడియాతో మాట్లాడారు. మంగళవారం ఉదయం 8.5 లక్షల టిఫిన్ ప్యాకెట్లు, మధ్యాహ్నం 8.5 లక్షల అన్నం ప్యాకెట్లు, 5లక్షల వాటర్ బాటిల్స్ బాధితులకు అందించామన్నారు. విజయవాడ నగర పరిసర ప్రాంతాల్లో ప్రజలు వరదతో చాలా ఇబ్బందులు పడ్డారన్నారు. గత 200 సంవత్సరాల్లో ఇంతలా వర్షం, వరద ఎప్పుడూ విజయవాడ నగరానికి రాలేదు. ముఖ్యమంత్రి చంద్రబాబు కలెక్టరేట్‌లోనే బస చేసి, నగరంలో పరిస్థితులు సాధారణ స్థితికి వచ్చేవరకు ఇక్కడి నుంచి కదిలేది లేదని చెప్పారన్నారు. అంతా సమన్వయంతో పని చేయడం వల్ల ప్రాణ నష్టాన్ని కనిష్ట స్థాయికి తగ్గించగలిగామన్నారు. వరద ఉధృతికి పడవలు, ట్రాక్టర్లు కూడా బోల్తా పడ్డాయి. హెలికాప్టర్‌కి కూడా వాతావరణం అనుకూలించలేదు. వరద బాధిత ప్రాంతాల్లో 30 డ్రోన్ లు పనిచేస్తున్నాయి. రాత్రికి 10 లక్షల ఆహార పొట్లాలు అందించేందుకు ఏర్పాట్లు చేశాం. ఆహారం సరిపడా ఉందన్నారు. తాగునీటి సరఫరాకి 500 ట్యాంకర్లను వివిధ జిల్లాల నుంచి బుధవారం ఉదయానికి నగరానికి వస్తున్నాయన్నారు. ఎక్కువ మంది పాలు అడుగుతున్నారు. మరో మూడు రోజులపాటు పాలను సరఫరా చేస్తాం. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు మంగళవారం సాయంత్రం 10 లక్షల పాల పాకెట్‌లు పంపిణీకి సిద్ధం చేశాం.

**వరద తగ్గాక పారిశుద్ధ్యంపై దృష్టి**

వరద నీరు తగ్గిన తర్వాత రోడ్లపై మురుగు లేకుండా పారిశుద్ధ్య నిర్వహణపై దృష్టి పెట్టాం. ముంపు ప్రాంతాల్లో పారిశుద్ధ్యం సాధారణ స్థితికి తీసుకురావడానికి 10వేల మంది కార్మికులు అవసరమవుతారు. ప్రస్తుతం 3 వేల మంది అధికారులు, సిబ్బంది నగరంలో సహాయక చర్యల్లో నిమగ్నమై ఉన్నారు. వీరికి అదనంగా 10 వేల మంది సిబ్బందిని వివిధ కార్పొరేషన్‌ల నుండి ఇక్కడకు రప్పించాం. వీలైనంత తొందర్లో సాధారణ పరిస్థితికి తీసుకొస్తాం. ఒక్కో సచివాలయానికి ఒక్కో ప్రత్యేకాధికారి ఉంటారు. వార్డ్ సచివాలయాల వారీగా పారిశుద్ధ్యాన్ని మెరుగు పరిచే బాధ్యతలు అప్పగించాం. వరద నీరు తగ్గగానే అగ్నిమాపక శాఖతో కలిసి ట్యాంకర్ల ద్వారా రోడ్లను శుభ్రం చేస్తాం. బ్లీచింగ్, ఫాగింగ్ పనులు చేపడతాం, వైద్యారోగ్య శాఖతో కలిసి మెడికల్ క్యాంపులు నిర్వహించేలా ఏర్పాట్లు చేస్తున్నాం అని మంత్రి నారాయణ తెలిపారు.

# ఆకలి తీరుస్తూ.. బతుకుపై భరోసా ఇస్తూ..!

**- 54, 55, 56 డివిజన్లలో మంత్రి సవిత పర్యటన తీరు**

- మోకాలు లోతు నీటిలో మూడు డివిజన్లలో ఇంటింటికీ వెళ్లిన మంత్రి
- ఆహార పొట్లాలు, పాలు, వాటర్ బాటిళ్ల పంపిణీ
- చంద్రబాబు ప్రభుత్వం తప్పకుండా ఆదుకుంటుందని స్పష్టీకరణ
- తక్షణమే సమీపంలో ఉన్న పునరావాస కేంద్రాలకు తరలివెళ్లాలని సూచన
- మంత్రి భరోసాతో వరద బాధితుల్లో ఆనందం





అమరావతి (చైతన్యరథం): కోటి ఆశలతో అల్లుకున్న బతుకులను కృష్ణమ్మ ఛిద్రం చేసింది. సర్వం కోల్పోయి వరద నీటిలో నిస్సహాయంగా ఉన్న నిరాశ్రయుల్లో భవిష్యత్తుపై నమ్మకాన్ని పెంచేలా ప్రభుత్వం అందించిన ఆపన్నహస్తం వరద బాధితుల్లో కోటి ఆశలు నింపింది. మూడ్రోజుల నుంచి వరద ముంపులోనే మగ్గుతూ నీరసించిన బాధితుల్లో భరోసా కల్పించింది. కృష్ణా నది వరదల నేపథ్యంలో చంద్రబాబునాయుడు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు బాధితుల్లో భరోసా నింపుతున్నాయి. వరద ప్రభావిత ప్రాంతాల్లో నిస్సహాయులకు మరిన్ని సేవలు అందించే లక్ష్యంతో మంత్రులకు నగరంలోని పలు డివిజన్లను సీఎం చంద్రబాబునాయుడు కేటాయించారు. ఇందులో భాగంగా రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖల మంత్రి ఎస్.సవితమ్మకు నగరంలో 54, 55, 56 డివిజన్లను అప్పగించారు. ఆయా డివిజన్లలో బాధితులకు ప్రభుత్వ సేవలను అందిస్తూ, వారిలో భవిష్యత్తుపై భయాందోళనలను తొలగించి, మేమున్నామనే భరోసా ఇవ్వాలని చంద్రబాబు ఆదేశించారు. సీఎం ఆదేశాల మేరకు మంత్రి సవితమ్మ తనకు అప్పగించిన డివిజన్లలో మంగళవారం సుడిగాలి పర్యటన చేశారు. మోకాలు లోతు వరద నీటిలో తిరుగుతూ మూడు డివిజన్ల ప్రజలను కలిశారు. ముంపు బాధితులకు చంద్రబాబు ప్రభుత్వం అండగా ఉందని, ఎవ్వరూ దిగాలు చెందాల్సిన పనిలేదని మంత్రి తెలుపుతూ...భుజం తడుతూ వారిలో నిస్సహాయతను, నిరుత్సాహాన్ని పారదోలారు.

***మోకాలులోతు నీటిలో ఇంటింటికీ వెళ్లి పరామర్శ...***

మంత్రి సవితమ్మ తొలుత 54 డివిజన్‌లో పర్యటించారు. ఎన్ని వాహనాలతో ఆహార పదార్థాలు వచ్చాయి... వాటర్ బాటిళ్ల కేసులు వచ్చాయని ఆ డివిజన్ కు స్పెషలాఫీసర్ సేదు మాధవన్‌ను అడిగి మంత్రి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందించే ఆహార పదార్థాలు అనుకున్న సమయానికి ప్రతి ఇంటికీ చేరాలని మంత్రి స్పష్టంచేశారు. అనంతరం స్థానిక టీడీపీ నాయకులు ఫతుల్లా అహ్మద్ తో కలిసి టీఎస్పీ స్ట్రీట్, గాంధీ బొమ్మ సెంటర్, లక్ష్మయ్య స్ట్రీట్, ఈఫెన్ స్ట్రీట్ లో ఉన్న మోకాలు లోతు నీటిలో ఇంటింటికీ వెళ్లారు. ప్రభుతం అందజేసిన పాలు, ఆహారం, వాటర్ బాటిళ్లను మంత్రి పంపిణీ చేశారు. ఏమైనా అవసరాలు చెప్పాలని ప్రతి ఇంటి దగ్గరా మంత్రి అడిగి తెలుసుకున్నారు. సమీపంలో ఉన్న పునరావాస కేంద్రానికి తరలివెళ్లాలని వరద బాధితులకు సూచించారు. భయపడాల్సిన అవసరం లేదని, చంద్రబాబు పంపించారని, మీ కష్టాలు తీర్చడానికి తానొచ్చానంటూ వారిలో భరోసా నింపారు. రోడ్లపై నీరు నిలబడకుండా కాలువల్లో పూడికలు తొలగించాలని ఆ డివిజన్ పారిశుద్ధ్య సిబ్బందిని మంత్రి ఆదేశించారు. భోజనం, పాలు, నీరు కొరత రానీయకుండా చర్యలు తీసుకోవాలని డివిజన్ స్పెషలాఫీసర్ సేదు మాధవన్‌కు మంత్రి సవిత స్పష్టంచేశారు. అవసరమైన వారికి మందులు కూడా పంపిణీ చేయాలని సూచించారు. అనంతరం 55 డివిజన్ లోని సీఎస్ఐ చర్చి సెంటర్, నైజాం గేట్, అప్పలస్వామి స్ట్రీట్, అంబేద్కర్ స్ట్రీట్ లోనూ మంత్రి పర్యటించారు. అపార్టుమెంట్లలో ఉన్నవారితో మైక్ సెట్‌లో మాట్లాడారు. పాలు, ఆహారం, నీరు అందాయా.. అని వారిని అడిగారు. అందరికీ అందాయని స్థానికులు తెలపడంతో మంత్రి సంతృప్తి వ్యక్తంచేశారు. అనంతరం ఓల్డ్ ట్రాక్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పాలు, వాటర్ బాటిళ్లు, బిస్కెట్ల పంపిణీకి మూడు ట్రాక్టర్లు ఏర్పాటు చేశారు. వాటిని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఓల్డ్ ట్రాక్టర్ అసోసియేషన్ సభ్యులను సేవలను కొనియాడారు. ఫతుల్లా అహ్మద్ ఆధ్వర్యంలో స్థానిక నాయకులు చేస్తున్న సేవలను మంత్రి అభినందించారు.

**దివ్యాంగులకు అండగా...**

55 డివిజన్ సీఎస్ఐ సెంటర్లో నిస్సహాయులుగా నిల్చొన్న ముగ్గురు దివ్యాంగులను(అంధులు) గుర్తించిన మంత్రి సవిత వారిని పలుకరించారు. తమకు తక్షణమే ఆహారం, తాగునీరు కావాలని కోరగా, మంత్రి స్వయంగా వారికి అందించారు. వారిని సమీపంలో ఉన్న పునరావాస కేంద్రానికి ఆటోలో తరలించాలని స్పెషలాఫీసర్ సేదు మాధవన్ ను మంత్రి ఆదేశించారు. దీంతో అక్కడున్న అధికారులు.. దివ్యాంగులను పునరావాస శిబిరాలకు తరలించారు.

**బుడమేరు బాధితుల్లో భరోసా**

అక్కడి నుంచి బుడమేరు వరదతో నీటమునిగిన 56 డివిజన్‌లో ఉన్న పాత రాజరాజేశ్వరి పేట లో మంత్రి సవిత పర్యటించారు. ఆ ప్రాంత స్పెషలాఫీసర్ రామసుందర్ రెడ్డితో కలిసి ముంపు ప్రాంతాల్లో పవర్ బోటు ద్వారా ఇంటింటికీ వెళ్లారు. నాలుగు గంటలకు పైగా ఓల్డ్ రాజరాజేశ్వరి పేటలో చివరి ఇంటి వరకూ వెళ్లి...ఆహార పొట్లాలు, పాలు, వాటర్ బాటిళ్లను మంత్రి స్వయంగా అందజేశారు. సీఎం చంద్రబాబు అండగా ఉన్నారని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అన్ని విధాలా ఆదుకుంటారని బాధితులకు తెలిపారు. వరద నీటిలో ఉండడం శ్రేయస్కరం కాదని, తక్షణమే సమీపంలో ఉన్న పునరావాస కేంద్రానికి తరలివెళ్లాలని మంత్రి సవిత కోరారు. ఈ సందర్భంగా స్థానికులు పలు సమస్యలను మంత్రి దృష్టికి

# ప్రాణనష్టం నివారణలో అధికారుల సక్సెస్

## మరో 48 గంటలు ఇదే ఉత్సాహంతో పనిచేయాలి

- మరో వర్ష సూచన ఉంది.. అప్రమత్తంగా ఉండాలి
- పునరావాస కేంద్రాల్లో ఆహారం, నీరు అందించాలి
- సోలార్ లాంతర్లు, జనరేటర్ ద్వారా విద్యుత్ సరఫరా
- వరద తగ్గిన చోట విద్యుత్ పునరుద్ధరణకు చర్యలు
- విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్



బాపట్ల: విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ముంపునకు గురైన లంక గ్రామా లపై బాపట్ల జిల్లా అధికారులతో మంగళవారం సమీక్షించారు. గడిచిన 48 గంటలుగా జిల్లా అధికారులు రేయింబవళ్లు పనిచేస్తున్నట్టు తెలిపారు. మరో 48 గంటల పాటు ఇదే ఉత్సాహాన్ని కొనసాగించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అధికారుల అప్రమత్తం కారణంగా విపత్కర పరిస్థితుల నుంచి బయటపడినట్లు చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పినట్లు ప్రాణనష్టం లేకుండా చూడడంలో బాపట్ల జిల్లా అధికారులు సక్సెస్ అయినట్లు వివరించారు. గతంలో ఎన్నడూ చూడని విధంగా కృష్ణా నదికి వరద వచ్చిందన్నారు. సుమారు 11 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు వదిలినట్లు పేర్కొన్నారు. మంగళవారం నాటికి వరద నీరు తగ్గుముఖం పట్టే అవకాశం ఉందని తెలిపారు. రానున్న రెండురోజుల్లో మరో వర్ష సూచన ఉన్నట్లు చెప్పారు. వర్షాభావ పరిస్థితిని ఎదుర్కొనేందుకు కూడా అధికారులు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. లోతట్టు ప్రాంతాలకు నీరు చేరకుండా ఆపేందుకు ఇసుక సంచులను కల్వర్టుల దగ్గర ఉపయోగించుకోవాలని సూచించారు. జాతీయ రహదారిపై కొన్ని చోట్ల నెర్రెలు బారి గుంతలు పడినట్లు చెప్పారు. సంబంధిత అధికారులు వెంటనే వాటిని పూడ్చాలని ఆదేశించారు.

### ఇతర అధికారుల సాయం తీసుకోండి

బాపట్ల అధికారులు ఇతర ప్రాంతాల అధికారుల సాయం తీసుకోవాలని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ సూచించారు. వర్షపాతం పర్చూరు, అద్దంకి ప్రాంతాల్లో తక్కువగా నమోదు అయ్యిందని, ఆ ప్రాంతాల్లోని అధికారుల సేవలను కూడా అవసరం మేరకు తీసుకోవాలని సూచించారు. పునరావాస కేంద్రాల్లో బాధితులకు మూడు పూటలా ఆహారం పదార్థాలు, నీరు అందించేలా చర్యలు చేపట్టాలని కోరారు. ఏ ఒక్కరూ కూడా ఆకలితో ఉండకూడదని ఆదేశించారు. బాధితులకు అందిస్తున్న వైద్యసాయంపై కూడా ఆరా తీశారు. వరదలు తగ్గిన తరువాత అంటు వ్యాధులు విజృంభించకుండా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు.

### రంగంలోకి వెయ్యి మంది విద్యుత్ సిబ్బంది

ఈపీడీసీఎల్, ఎస్పీడీసీఎల్ నుంచి వివిధ హోదాల్లో ఉన్న సుమారు వెయ్యి మంది విద్యుత్ సిబ్బందిని రంగంలోకి దింపినట్లు తెలిపారు. వరద ప్రభావం తగ్గిన నాటి నుంచి కరెంట్ సమస్యలు ఎదుర్కొంటున్న ప్రాంతాల్లో వీరిని బృందాలుగా ఏర్పాటు చేసి సమస్యల పరిష్కా రానికి కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. డిస్కంలకు సంబంధించిన సీఎండీలు కూడా క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ ఎప్పటికప్పుడు పరిస్థితిని చక్కదిద్దుతున్నట్లు వివరించారు. పునరావాస కేంద్రాల్లో జనరేటర్ ద్వారా విద్యుత్ అందిస్తున్నట్లు అధికారులు మంత్రికి తెలిపారు. 750లైట్లతో పాటు సెల్‌ఫోన్ పాయింట్లు కూడా అమర్చినట్లు వివరించారు. విద్యుత్ సరఫరా లేని ప్రాంతాల్లో సోలార్ లాంతర్లు వినియోగించుకోవాలని మంత్రి సూచించారు. దీనిపై ఇప్పటికే జిల్లాకు సుమారు వెయ్యి సోలార్ ల్యాంపులు కేటాయించాలని సోలార్ కార్పొరేషన్‌ను కోరినట్టు గుర్తు చేశారు. ఈ సమీక్షలో మంత్రి అనగాని సత్యప్రసాద్, కలెక్టర్ జె.వెంకట మురళి, ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్, జిల్లా ఎస్పీ తుషార్ డూండి, వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# బాధితులందరినీ ఆదుకుంటాం

- ఇంత వరద వచ్చినా ప్రాణనష్టం లేకుండా చూశాం
- సీఎం చంద్రబాబు ముందుచూపే అందుకు కారణం
- పంట నష్టం అంచనా వేసి రైతులకు సాయం: మంత్రి పార్థసారథి




విజయవాడ (చైతన్యరథం): వరద బాధితులను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖల మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. మంగళవారం సాయంత్రం ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్లో మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనా అనుభవం వల్ల ప్రాణనష్టం లేకుండా చూడగలిగామన్నారు. మారుమూల వరద ప్రాంతాలను డ్రోన్లు, హెలికాప్టర్ల ద్వారా గుర్తించి సాయమందిస్తున్నాం. పంటనష్టాలను అంచనా వేసి ప్రతి రైతునూ ఆదుకుంటాం. గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రకాశం బ్యారేజీకి వరద నీరు పోటెత్తింది. బ్యారేజీని నిర్మించిన తర్వాత ఇంత భారీస్థాయిలో వరదరావడం ఇదే తొలిసారి. ఇంత వరద పోటెత్తినప్పటికీ అనుభవజ్ఞులైన ముఖ్యమంత్రి చంద్రబాబు దార్శనికతతో వ్యవహరించి ఎలాంటి ప్రాణ నష్టం లేకుండా అధికార యంత్రాంగాన్ని నడిపించిన తీరు అద్భుతం. సహాయక చర్యల్లో ప్రభుత్వం, అధికార యంత్రాంగం, పార్టీ యంత్రాంగం పెద్దఎత్తున భాగస్వామ్యం అవుతోంది. రాత్రింబవళ్లు అనే తేడా లేకుండా ప్రజలను కష్టం నుంచి బయటపడేయాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబు అహర్నిశలు కృషి చేస్తున్నారు. విజయవాడ నగరంలోని అనేక ప్రాంతాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. ఎవరూ వెళ్లలేని ప్రాంతాలకు సైతం ముఖ్యమంత్రి వెళ్లి స్వయంగా సహాయక చర్యల్లో పాల్గొని బాధితులకు భరోసా కల్పించారు. 7,20,000కు పైగా ఆహార ప్యాకెట్లను నేరుగా బాధితులకు అందజేశాం. ప్రతిరోజూ ఉదయం బ్రేక్ ఫాస్ట్, మధ్యాహ్నం లంచ్, రాత్రి డిన్నర్ కు అవసరమైన ఆహార పదార్థాలను వివిధ మార్గాల ద్వారా ముంపు బాధితులకు అందజేస్తున్నాం. వరద ముంపు ప్రాంతాల్లో తాగునీటికి ఇబ్బందులు లేకుండా చూస్తున్నాం. అదనపు ట్యాంకర్లు, ట్రాక్టర్ల ద్వారా సురక్షితమైన మంచినీటిని అందిస్తున్నాం. 40 వరకు డ్రోన్ల సహాయంతో మారుమూల వరద ప్రభావిత ప్రాంతాలను గుర్తించి ఆయా ప్రాంతాల్లో ఆహార పదార్థాలు అందిస్తున్నాం. 55 టన్నుల ఆహార పదార్థాలను హెలికాప్టర్ల ద్వారా అందజేశాం. ఇళ్ల చుట్టూ వరద నీరు చేరి ఉండడంతో జ్వరాలు వంటి వ్యాధుల బారినపడ్డ బాధితులకు డ్రోన్ ద్వారా మందులు కూడా అందిస్తున్నాం. 70 పునరావాస కేంద్రాల ద్వారా దాదాపు 15 వేల మందికి పునరావాసం కల్పించి వారందరికీ అవసరమైన సౌకర్యాలు కల్పిస్తున్నాం. ప్రత్యేక వైద్య శిబిరాలను కూడా ఏర్పాటు చేశాం. విజయవాడ మాదిరిగానే నూజివీడులోనూ చెరువులకు గండ్లు పడడం వల్ల వరద నీరు పొలాల్లోకి వచ్చి చేరింది. కేంద్రంతో మాట్లాడి ఎన్ డీ ఆర్ ఎఫ్ బృందాలను, బోట్లను తెప్పించి వరద ప్రభావిత ప్రాంతాల్లో పెద్ద ఎత్తున సహాయం అందించాం. వ్యవసాయ, ఉద్యాన పంటలకు జరిగిన నష్టాన్ని అంచనా వేసి రైతులను ఆదుకుంటాం. ప్రభుత్వం అందరినీ అన్ని

# వరద తగ్గాక బాధితులకు పరిహారం

- గత ప్రభుత్వం నిర్లక్ష్యమే దుస్థితికి ప్రధాన కారణం
- గతంలో ఎప్పుడూ ఇటువంటి పరిస్థితి చూడలేదు
- బాధితులను ప్రభుత్వం ఆదుకుంటుందని భరోసా
- వరద సహాయక చర్యల్లో మంత్రి కందుల దుర్గేష్
- స్వయంగా ఆహారం, తాగునీరు, పాలు పంపిణీ



విజయవాడ(చైతన్యరథం): నగరంలో వరద ప్రభావిత లోతట్టు ప్రాంతాలను పరిశీలించి ప్రజలకు ధైర్యం చెప్పడంతో పాటు సహాయ పునరావాస కార్యక్రమాలను వేగవంతం చేస్తూ ప్రజలకు అండగా వారికి అందుబాటులో ఉంటున్నామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన స్థానిక నాయ కులు, అధికారులతో కలిసి విజయవాడలో ముంపునకు గురైన మైత్రినగర్, జయప్రకాష్ నగర్, సున్నంబట్టీలు క్రీస్తురాజపురం, అరుణ్ నగర్, గంగిరెద్దుల దిబ్బ ప్రాంతాల్లో సహాయక చర్యల్లో పాల్గొన్నారు. ఎన్డీఆర్ఎఫ్ బలగాలు, ప్రభుత్వ యంత్రాంగాన్ని రంగంలోకి దించి సహాయక, పునరావాస కార్యక్రమాలను పెద్దఎత్తున చేస్తున్నామ న్నారు. బాధితులకు తాగు నీరు, ఆహారం, పాలు సరఫరా చేసేలా చర్యలు చేపట్టినట్టు వివరించారు. బోట్లు, ట్రాక్టర్ల ద్వారా ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలిస్తున్నామని తెలిపారు. వరద నీరు కొద్ది కొద్దిగా తగ్గుతుందని ముంపు ప్రాంతాల్లో ఉన్న వారిని బయటకు తీసుకొచ్చి పునరావాస కేంద్రాల్లో ఉంచి అన్ని సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని చెప్పారు.

### ముంపులో పర్యాటక ప్రాంతాలు

గత ప్రభుత్వం ఎప్పుడూ ఇటువంటి ప్రకృతి విపత్తులు సంభవించినపుడు ముందస్తు కార్యా చరణతో ఏ మాత్రం పట్టించుకోకపోవడం నేటి దుస్థితికి ప్రధాన కారణమని పేర్కొన్నారు. సమర్థుడైన ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను అప్రమత్తం చేస్తూ స్వయంగా ముంపు ప్రాంతాలను పరిశీలించి ప్రజలకు ధైర్యం చెబుతున్నారన్నారు. పర్యాటక ప్రాంతాలైన భవాని పురం ఐల్యాండ్, బెరం పార్క్ వంటివి కూడా ముంపునకు గురైనట్టు చెప్పారు. గతంలో ఎన్నడూ విజయవాడ ఈ రకంగా ముంపునకు గురికావడం చూడలేదన్నారు. భవిష్యత్తులో ఎటువంటి ముంపు, ఇతర ప్రకృతి విపత్తులు వచ్చినా వాటిని ఎదుర్కొనే విధంగా సమగ్ర కార్యాచరణతో ప్రణాళిక సిద్ధం చేసే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. వరద ముంపు తగ్గగానే ఇంటింటికీ వెళ్లి నష్టాన్ని అంచనా వేసి బాధితు లకు నష్ట పరిహారం పరిహారాన్ని అందించే దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని వెల్లడించారు. కాగా ఉదయం నుంచి మంత్రి మోకాలి లోతు నీళ్లలో విజయవాడలో ముం పునకు గురైన అన్ని ప్రాంతాల్లో మంత్రి బాధితులను పరామర్శిస్తూ ఆహారం, తాగు నీరు, పాలు, మందులు అందిస్తున్నారు. సోమవారం రాత్రి నుంచి ప్రజల్లోనే ఉంటూ యోగక్షేమాలు తెలుసుకుంటూ పునరావాస కేంద్రాలకు తరలిస్తూ సహాయక చర్యలను దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు.

# ముంపు ప్రాంతాల్లో ప్రత్యేక వైద్యసేవలు

- వైద్య, ఆరోగ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కృష్ణబాబు వెల్లడి

అమరావతి (చైతన్యరథం): వరద ముంపు ప్రాంతాల్లో ప్రజలకు వైద్యపరంగా అవసరమైన అన్ని ఏర్పాట్లను చేశామని వైద్య,ఆరోగ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు తెలిపారు. మరో 10 రోజుల్లో ప్రసవించే 154 మంది గర్భిణిలను సురక్షిత ప్రాంతాలకు చేర్చామని తెలిపారు. ముంపు ప్రాంతాల్లో ప్రజలకు అత్యవసర ఆరోగ్య సేవల్ని అందించేందుకు వైద్య, ఆరోగ్యశాఖ అనేక కార్యక్రమాల్ని చేపట్టిందన్నారు. పునరావాస కేంద్రాలకు అనుబంధంగా 14 వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి వైద్య సేవలు అందించడంతో పాటు వీటికి అదనంగా 20 సంచార వైద్య శిబిరాలను కూడా ఏర్పాటు చేసి వైద్య సేవల్ని అందించిందన్నారు. ఈ వైద్య శిబిరాల ద్వారా ఇప్పటివరకు 17,538 మంది రోగులు సేవల్ని అందుకున్నారన్నారు. విజయవాడ నగరంలో పలు ప్రాంతాలు జల దిగ్బంధంలో చిక్కుకోవడంతో ప్రభుత్వం అనేక కార్యక్రమాల్ని చేపట్టి, ప్రజల్ని సురక్షిత ప్రాంతాలకు తరలించి తగిన వసతుల్ని కల్పించిందని ఆయన పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తూ తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేస్తున్నారన్నారు. విజయవాడ నగరంలో 32 డివిజన్లు జలదిగ్బంధంలో చిక్కుకున్న దృష్ట్యా అందరికీ 6 రకాలైన అత్యవసరమైన మందులను, వాటిని వాడే విధానం తెలియచేసే కర పత్రాన్ని జత చేస్తూ సుమారు 75,000 కిట్స్‌ను హెలికాప్టర్ ద్వారా, పడవల ద్వారా అందించామన్నారు. అత్యవసర వైద్య సేవల కోసం అదనంగా ఇరవై ఐదు 108 అంబులెన్సులను అందుబాటులో ఉంచామన్నారు. వరదల కారణంగా వ్యాధులు పెరిగి , ప్రభుత్వ ఆసుపత్రుల్లో సేవల కోసమై వచ్చే రోగుల సౌలభ్యం కోసం అదనంగా 100 పడకలను ఏర్పాటు చేశామన్నారు. వివిధ కాలనీల్లో నీటిమట్టం తగ్గు ముఖం పడుతున్న దృష్ట్యా అంటువ్యాధులు ప్రబలే అవకాశం వున్నందున విస్తారమైన వైద్య సహాయక ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఇందులో భాగంగా 32 డివిజన్లలో 64 వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు.



బాపట్ల జిల్లాలోని పునరావాస కేంద్రాలను జిల్లా మంత్రులు గొట్టిపాటి రవికుమార్, అనగాని సత్యప్రసాద్ సందర్శించారు. రేపల్లె మండలం పెనుమూడి గ్రామ పునరావాస కేంద్రంలోని పల్లెపాలెం గ్రామనికి చెందిన 370 మంది వరద బాధితులను కలిసి వారితో మాట్లాడారు. బాధితులకు మూడు పూటలా ఆహారం పదార్థాలు, నీరు అందుతున్నాయో లేదో అడిగి తెలుసుకున్నారు. ఏ ఒక్కరూ ఆకలితో ఉండకూడదని అధికారులను మంత్రి గొట్టిపాటి, అనగాని ఆదేశించారు. బాధితులకు అందిస్తున్న వైద్యసాయంపైనా ఆరా తీశారు. లంక గ్రామాల నుంచి సురక్షిత ప్రాంతాలకు తరలించాల్సిన వారి వివరాలను అధికారుల నుంచి అడిగి తెలుసుకున్నారు.





వైఎస్సార్ కాలని, రాజరాజేశ్వరి పేట, జక్కంపూడి ముంపు ప్రాంతాల్లో ఆహార పదార్థాలను టాక్టర్లతో తీసుకెళ్లిన వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు. మూడు ట్రాక్టర్లతో ఆహార పొట్లాలు, రెండు ట్రాక్టర్ల వాటర్ బాటిళ్లు, ఒక జెసిబిలో వాటర్ బాటిళ్లు తీసుకువెళ్లి పంపిణీ ఏర్పాట్లు పర్యవేక్షించిన మంత్రి అచ్చెన్న.















విజయవాడలోని ముంపు బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్న ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు.
గుంటూరు జిల్లా అన్నవరపు లంక గ్రామం వద్ద వరదలో చిక్కుకున్న గొర్రెలు,మేకలను రక్షించి సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్న ఎన్డీఆర్ఎఫ్ బృందాలు



వరద బాధితులకు ప్రభుత్వ యంత్రాంగం నుంచి ఆహారం, మంచినీళ్లు అందడంతో ఆనందంగా తీసుకెళ్తున్న దృశ్యం

# విపత్తు నిర్వహణలో సమన్వయలోపం ఉండకూడదు

◆వరద పరిస్థితులపై అధికారులతో ఎమ్మెల్యే జీవీ జూమ్ సమావేశం

◆ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని ఆదేశం




వినుకొండ (చైతన్యరథం): కొన్నిరోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు కృష్ణనదికి చరిత్రలో ఎన్నడూ లేనంతగా వరద నీరు వస్తుందని, ఈ నేపథ్యంలో నియోజకవర్గ పరిధిలో విపత్తు నిర్వహణకు సంబంధించి ఎక్కడా సమన్వయలోపం లేకుండా అధికారులు పనిచేయాలని వినుకొండ టీడీపీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అధికారులకు ఆదేశించారు. ముఖ్యమైన విభాగాల అధికారులందరూ అన్ని వేళలా అందుబాటులో ఉంటూ ప్రజలకు భరోసా కల్పించాలని ఆయన దిశానిర్దేశం చేశారు. పలు ప్రాంతాలను ముంచేసిన భారీ వర్షాలు ఇంకా ఉండొచ్చన్న వాతావరణశాఖ హెచ్చరికల నేపథ్యంలో మంగళవారం వివిధ శాఖల అధికారులతో వరద పరిస్థితులపై ఆయన జూమ్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. నియోజకవర్గంలో వరద ప్రభావం, తీసుకోవాల్సిన చర్యలపై అన్ని వివరాలు అడిగి తెలుసుకున్నారు. పంటలపై వర్షాల ప్రభావం, రైతులకు సాయం అందించాల్సిన అవసరం ఉంటే ఆ వివరాలు తెలియజేయాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. రెవెన్యూ విభాగంతో కలసి పంట నష్టం అంచనాలను వేగంగా రూపొందించాలన్నారు. నీటమునిగిన పొలాలను వ్యవసాయశాఖ అధికారులు పరిశీలించి రైతులకు అవసరమైన సలహాలు, సూచనలు ఇవ్వాలన్నారు. పంచాయతీరాజ్ రాజ్ విభాగం తరఫున గ్రామాల్లో పారిశుధ్య పరిస్థితులు, రక్షిత మంచినీరు, ముంపునకు గురైన ప్రాంతాల్లో బ్లీచింగ్, అవసరమైన చర్యలు ఉంటే తీసుకోవాలన్నారు. అలానే ఆర్ అండ్ బీ విభాగంతో సమన్వయం చేసుకుని రహదారులు ఎక్కడైనా గుంతలు, కోతకు గురైతే మరమ్మతులు చేయాలన్నారు. గ్రామాల్లో ఎక్కడైనా ఎక్కడైనా ఇళ్లు కూలిపోవడం, దెబ్బతింటే పరిహారానికి సంబంధించి చర్యలు తీసుకోవాలని రెవిన్యూ అధికారులకు సూచించారు. వర్షాల ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలకు అవసరమైన సహాయ చర్యలు సమన్వయం చేసుకోవాలన్నారు. ఇప్పటికే విషజ్వరాలు విపరీతంగా పెరుగుతున్న పరిస్థితుల్లో వర్షాలూ జతకలవడంతో అంటువ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తపడాలని వైద్యారోగ్యశాఖ విభాగానికి సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్యులు, ఔషధాలు అందుబాటులో ఉంచాలని, గ్రామాల్లో ఉండే ఆరోగ్య కార్యకర్తలను అప్రమత్తంగా ఉంచి ఎప్పటికప్పుడు గ్రామాల్లోని పరిస్థితిని సమీక్షిస్తుండాలన్నారు. వినుకొండ పట్టణ, గ్రామీణ సీఐలు, నూజెండ్ల, శావల్యాపురం, ఈపూరు, బొల్లాపల్లి మండలాల ఎస్సైలతో చర్చించి సహాయ చర్యల్లో తోడుగా ఉండాలన్నారు. మరీ ముఖ్యంగా 5, 6 తేదీల్లో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ నిపుణులు చెబుతున్నారని ఈ పరిస్థితుల్లో.. ప్రజల నుంచి ఏమైనా ఫిర్యాదులు వస్తే తక్షణమే స్పందించాలన్నారు. ఆలస్యం చేయొద్దని అన్నివిభాగాల అధికారులకు స్పష్టం చేశారు. ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు అధికార యంత్రాంగం మొత్తం సిద్ధంగా ఉండాలని జీవీ ఆంజనేయులు సూచించారు.

# రైతుల రుణం తీర్చుకుంటా

◆విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సాగునీటి కాలువల్లో పూడిక తీతకు ప్రొక్లైనర్ ఏర్పాటు

◆విడవలూరు మండలం వరిణి నుంచి ప్రారంభించిన ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి




కోవూరు (చైతన్యరథం): ప్రతి ఎకరాకు సాగు నీరందించి రైతులకు అండగా ఉంటానని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి వెల్లడించారు. విడవలూరు మండలం వీరారెడ్డిపాళెం గ్రామంలోని కడిదేవి కాలువలో విపిఆర్ ఫౌండేషన్ ద్వారా చేపట్టిన పూడికతీత పనులను ఆమె ప్రారంభించారు. క్లీన్ కోవూరు పేరిట విపిఆర్ ఫౌండేషన్ సౌజన్యంతో కోవూరు పడుగుపాడు గ్రామాలలో గత నెల రోజుల నుంచి డ్రైనేజ్ కాలువలలో పూడిక తీసే పనులు జరుగుతున్నాయి. ఏళ్ళ తరబడి సాగునీటి కాలువలలో సిల్ట్ తీయకపోవడంతో ఆయుకట్టు చివరి భూములకు నీరందడంలేదని రైతులు తన దృష్టికి తెచ్చారన్నారు. పలు గ్రామాలలో వర్షా కాలంలో వరద నీళ్ళు పంట పొలాల్లోనికి వచ్చి వరి పైరు మురుగుడుకు గురవుతున్న సమస్యలు పునరావృత్తం కాకుండా ఉండాలంటే పూడిక తీయడమే పరిష్కారమని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సహకారంతో విపిఆర్ ఫౌండేషన్ ద్వారా ప్రొక్లైన్ ఏర్పాటు చేశామన్నారు. "క్లీన్ కోవూరు" కార్యక్రమంలో భాగంగా తమ విపిఆర్ ఫౌండేషన్ కు చెందిన ప్రొక్లైన్ కోవూరు గ్రామంలో మురుగు కాలువలలో పూడిక తీసే పనిలో ఉందన్నారు. కోవూరులో బాపన కాలువ, బుర్రగుంట చేను కాలువలతో పాటు చిన్న పడుగుపాడులోని పీటర్ కెనాల్, సవక చేను కాలువలలో సిల్ట్ తొలగించినట్లు తెలిపారు.

రైతుల కోసం ప్రత్యేకంగా సాగునీటి కాలువలలో పూడిక తీయడానికి రెండో ప్రొక్లైన్ ఏర్పాటుచేసినట్లు వివరించారు. రానున్న వర్షాకాలంలో కాలువలకు గండ్లు పడితే అత్యసరంగా పూడ్చడం కోసం కోవూరు నియోజకవర్గ రైతుల అవసరాల కోసం మరో ఎక్సవేటర్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కడిదేవి కాలువ సిల్ట్ తీస్తే అలగానిపాడు, వీరారెడ్డి పాళెం, వరిణి గ్రామాలలోని పంట పొలాల నుంచి వచ్చే వేస్ట్ వాటర్‌ను బయటకు పంపవచ్చన్నారు. స్థానికుల ఫిర్యాదుతో చికెన్ వ్యర్థాలను చేపల చెరువులలో మేతగా వాడే రైతులపై ఆగ్రహావేశాలు వ్యక్తం చేసారు. చికెన్ వ్యర్థాలతో పాటు జంతు కళేబరాలు కూడా చేపల చెరువుల్లో మేతగా వేస్తూ గ్రామాలను దుర్గంధ భరితంగా మార్చే వారిపై కఠిన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. చికెన్ వ్యర్థాలకు తరలించే వాహనాలను సీజ్ చేయిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో విడవలూరు టిడిపి అధ్యక్షులు చేముకుల శ్రీనివాసులు, మండల టిడిపి ఇంచార్జ్ అడపాల శ్రీధర్ రెడ్డి, టిడిపి నాయకులు బెజవాడ వంశి రెడ్డి, బెజవాడ గోవర్ధన్ రెడ్డి, పాతెం శ్రీహరి రెడ్డి, స్థానిక ఎంపిటిసి రవిచంద్ర,వరిణి రాజన్న, మల్లికార్జున, మాధవ్ తదితరులు పాల్గొన్నారు.




# బాధితులందరికీ ఆహారం పంపిణీ

◆మాజీ మంత్రి దేవినేని ఉమా వెల్లడి

కొండపల్లి (చైతన్యరథం): ముంపు ప్రాంతాల్లోని ప్రజలకు ఆహారం అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం పటిష్టమైన చర్యలు చేపట్టిందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. మంగళవారం రాత్రి ఎన్టీఆర్ జిల్లా కొండపల్లి మున్సిపాలిటీ స్థానిక నేతలతో కలిసి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇతర జిల్లాల నుంచి లారీల్లో ఆహారం,పండ్లు, మంచినీరు అందుబాటులోకి వచ్చాయని, ముఖ్యమంత్రి ఆదేశాలతో పెద్దఎత్తున ఆహారం పంపిణీ చేస్తున్నామని దేవినేని ఉమా వెల్లడించారు. కూడు, గూడు, గుడ్డ.. సర్వం కోల్పోయి నిరాశ్రయులైన బాధిత ప్రజలు అధైర్యపడొద్దని అండగా ఉంటామని భరోసా కల్పించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గత మూడు రోజులుగా కంటిమీద కునుకులేకుండా.. భోజనం కూడా చేయకుండా సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారన్నారు. తానే స్వయంగా ముంపు ప్రాంతాల్లో కలియ తిరుగుతూ వరద బాధితులకు భరోసా ఇస్తున్నారని మంత్రి దేవినేని ఉమా పేర్కొన్నారు. అనంతరం ఇబ్రహీంపట్నం మండలంలోని చిలుకూరు గ్రామంలో ఆయన పర్యటించారు.



# ఎన్ఆర్ఐ టీడీపీ ఆధ్వర్యంలో వరద బాధితులకు ఆహారం పంపిణీ

విజయవాడ (చైతన్యరథం): ఎన్ఆర్ఐ టీడీపీ ఆధ్వర్యంలో మంగళవారం విజయవాడ సింగ్‌నగర్ వరద బాధితులకు ఆహారం పంపిణీ జరిగింది. బాధితులకు భోజనం, మజ్జిగ సరఫరా చేశారు. ఇళ్ల నుంచి బయటకు రాలేని వృద్ధుల వద్దకే ఎన్టీఆర్ ట్రస్ట్ వాలంటీర్స్ నేరుగా వెళ్లి ఆహారాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాపర్ల మురళి(ఎన్ఆర్ఐ టీడీపీ), ఎన్టీఆర్ ట్రస్ట్ వాలంటీర్లు, తెలుగుదేశం పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# పునరావాస కేంద్రాలను సందర్శించిన ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా

పామర్రు (చైతన్యరథం): గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు పెదపారుపూడి మండలం వింట్రంపాడు గ్రామాల్లోని వన్నేరు, బుడమేరు డ్రైన్ల కట్ట తెగి వరద నీరు గ్రామాల్లోకి ప్రవేశించింది. దీంతో ఆయా గ్రామాల్లోని ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పామర్రు నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా తెలుసుకుని వారిని పునరావాస కేంద్రాలకు తరలించారు. పునరావాస కేంద్రాల్లో తలదాచుకున్న మహిళలకు చీరలు పంపిణీ చేయడంతో పాటు పిల్లలకు ఆహారం అందజేశారు. అనంతరం వరదకు గురైన పంట పొలాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇన్ ఛార్జ్ బాడిశెట్టి నరేష్ తదితరులు పాల్గొన్నారు.



చైతన్యరథం

# క్షతగాత్రులను పరామర్శించిన ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి

## అండగా ఉంటామని భరోసా

కదిరి (చైతన్యరథం): గాయపడిన క్షతగాత్రులను పల్లె సింధూరరెడ్డి మంగళవారం పరామర్శించారు. మొలకచెరువు టమోటో మండిలో రోజంతా పనిచేసే కూలీలు ఉపాధి కోసం వెళ్లి ఇంటికి వాహనంలో వస్తున్న సమయంలో కొక్కంటి సమీపంలో రోడ్డు ప్రమాదానికి గురై సుమారు 24 మంది తీవ్రంగా గాయపడ్డారు. వారంతా పుట్టపర్తి నియోజకవర్గంలోని నల్లమాడ మండలానికి చెందిన వారు కావడంతో సమాచారం తెలుసుకున్న పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డితో పాటు మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డిలు కదిరి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించారు. బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చారు. అధైర్య పడొద్దని అందరికీ అండగా ఉంటామని వారికి హామీ ఇచ్చారు. గాయపడిన వారి ఆరోగ్య పరిస్థితులను ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి వైద్య అధికారులను అడిగి తెలుసుకున్నారు. వారికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. నల్లమాడ మండలానికి చెందిన శ్రీదేవి, రేణుక, సుమిత్ర, అదెప్ప, రమణప్ప, అమర్నాథ్, నాగేంద్ర, ప్రసాద్ నాయక్, రవికుమార్, ఉమేష్, నాగరాజు, శీను, నరసింహులుతో పాటు గాయపడిన 24 మందికి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి



సుమారు 80 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఎమ్మెల్యే మాజీ మంత్రి తోపాటు నల్లమాడ మండలం చెందిన టీడీపీ కన్వీనర్ మైలే శంకర్, పులగంపల్లి సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి నారా లోకేష్ సహకారంతో 150 కుటుంబాలకు కూరగాయలు పంపిణీ

మంగళగిరి (చైతన్యరథం): విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ సహకారంతో చినకాకానిలోని దీన్ దయాల్ నగర్‌లో వరదల వల్ల ఉపాధి కోల్పోయిన 150 కుటుంబాలకు కూరగాయలు పంపిణీ చేశారు. టీడీపీ నాయకులు ఇంటింటికీ వెళ్లి కూరగాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, మంగళగిరి పట్టణ అధ్యక్షులు దామర్ల రాజు, మండల అధ్యక్షులు తోట పార్థసారథి, ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు పదవల మహేష్, మండల బీసీ సెల్ అధ్యక్షులు కటారి అప్పారావు, తెలుగుదేశం పార్టీ నాయకులు పలగాని గంగాధర్ రావు, గుర్రం నరసింహారావు, గడ్డిపాటి గౌతం, తోట శ్రీనివాసరావు, చావలి వుల్లయ్య, తదితర గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# శ్రామికుడిలా శ్రమించిన సీఎం చంద్రబాబు

◆ టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్

విజయవాడ, చైతన్యరథం: వరద బాధితులను ఆదుకోవడంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గత మూడు రోజులుగా నిద్రాహారాలు మాని ఒక శ్రామికుడిలా కష్టపడుతున్నారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ తెలిపారు. విజయవాడలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ విజయవాడ ప్రాంతమంతా వరదతో ముంపునకు గురికావడానికి జగనే ప్రధాన కారణమని, రాష్ట్ర ప్రజలకు జగన్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు . నిరాశ్రయులైన లక్షలాది మంది వరద బాధితులకు బాధ్యతగల ముఖ్యమంత్రిగా చంద్రబాబు వారికి ఆహారం, మందులు, వాటర్ బాటిల్స్ వంటి సౌకర్యాలు స్వయంగా అందిస్తూ వారికి భరోసా ఇచ్చారని తెలిపారు. విజయవాడలోని అజిత్‌సింగ్‌నగర్, కృష్ణలంక, రాజరాజేశ్వరిపేట, న్యూ రాజరాజేశ్వరిపేట, ఇబ్రహీంపట్నం పాల ఫ్యాక్టరీ ప్రాంతాలలో



చంద్రబాబు స్వయంగా పర్యటించి వారికి ఏమికావాలో పుస్తకంలో రాసుకుని ఆహార పొట్లాలు, తాగునీరు చంద్రబాబు సరఫరా చేయించారని వారు కొనియాడారని అన్నారు. వరద బాధితులకు సహాయ చర్యలు అందకుండా జగన్ కొందరు ఐఏఎస్ అధికారులతో అలస్యం చేస్తే వెంటనే స్పందించిన చంద్రబాబు ఆ అధికారులను మందలించారని ఆయన తెలిపారు. ఇబ్రహీంపట్నంలో ఆగి ఉన్న మూడు నాటు పడవలను వదిలి ప్రకాశం బ్యారేజీ స్తంభాన్ని ఢీకొట్టటం వెనుక జగన్ కుట్ర ఉందని ఆయన ఆరోపించారు. తమ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని, చంద్రబాబు శ్రామికుడిలా అన్ని ప్రభుత్వ శాఖల అధికారులను పర్యవేక్షిస్తూ వరద బాధితులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా చూడటం హర్షనీయమన్నారు. తమ ప్రభుత్వంపై జగన్ విమర్శలు చేయడం దుర్మార్గమన్నారు. కనీసం వైసీపీ కార్యకర్తలు కానీ నాయకులు కానీ వరద బాధితులకు సహాయ సహకారాలను అందించకపోగా తమ ప్రభుత్వంపై విష ప్రచారం చేయడం సిగ్గుచేటన్నారు. చంద్రబాబుకు ప్రజల నుంచి వస్తున్న స్పందన చూసి ఓర్వలేక జగన్ పేటీఎం బ్యాచ్ విషప్రచారం చేయటం మానుకోవాలని ఆయన సూచించారు. అమరావతిపై జగన్ తప్పుడు ప్రచారం చేయడం సిగ్గుచేటన్నారు. జగన్ ఓడిపోయినా దుర్మార్గ పనులు ఆపలేదని, పదవి లేకపోతే జగన్‌కు పిచ్చెక్కిపోతోందని ఆయన విమర్శించారు. వరద సహాయ చర్యల పర్యవేక్షణలో క్షేత్రస్థాయిలో చంద్రబాబు బాధితులకు సహాయం అందిస్తున్నారని అన్నారు. గత మూడు రోజులుగా అనేక ప్రాంతాల్లో వరద బాధితులకు అండగా నిలిస్తే వైసీపీ విష ప్రచావం చేయడం దారుణమన్నారు.



## వరద ముంపు ప్రాంతాలను పరిశీలించిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య

జగ్గయ్యపేట (చైతన్యరథం): వరద ఉధృతికి జగ్గయ్యపేట అగ్రహారం పాలేటి బ్రిడ్జి కొంత భాగం దెబ్బతినడంతో మంగళవారం నియోజకవర్గం ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య బ్రిడ్జి పరిసరాలను పరిశీలించారు. వరద దాటికి దెబ్బతిన్న బ్రిడ్జికి వెంటనే సంబంధిత మరమ్మత్తులు వెంటనే చేపట్టాలని అందుకు కావాల్సిన సహాయ సహకారాలు అందజేస్తామని హామీ చ్చారు. పనుల విషయంలో ఎలాంటి అలసత్వం ఉండకూడదని ఆదేశించారు. అనంతరం అగ్రహారం గ్రామంలో పర్యటించి వరద ఉధృతికి దెబ్బతిన్న ఇళ్లను పరిశీలించారు. బాధితులకు ధైర్యం చెప్పి... జరిగిన నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి అంచనాలు పంపిస్తామని తెలిపారు. వరద బాధితులను ప్రభుత్వం ఆదుకుంటుందని, అందరికి న్యాయం చేస్తామన్నారు. విద్యుత్ లేని ప్రాంతాల్లో వెంటనే విద్యుత్ ను పునరుద్ధరించాలని, రెవెన్యూ అధికారులు సైతం సహాయక చర్యలు ముమ్మరం చేయాలని రాజగోపాల్ తాతయ్య కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## నిరాశ్రయులకు ఆహారం, తాగునీరు పంపిణీపై దృష్టి పెట్టిన ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్

విజయవాడ (చైతన్యరథం): నిరాశ్రయులకు ఆహారం, తాగునీటి సరఫరా గురించి చర్చించి, వరద బాధితులందరికీ యుద్ధప్రాతిపదికన ఆహారం, తాగునీరు, పాలప్యాకెట్లు పంపిణీ చేయాలని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ సూచించారు. నూటికి నూరుశాతం వరద బాధితులందరికీ ఆహారం, తాగునీరు, పాలప్యాకెట్లు పంపిణీ చేయాలని, ఏ ఒక్కరూ ఆకలితో అలమటించకూడదన్నారు. పక్కా ప్రణాళికలతో అందరికీ సకాలంలో ఆహారం, తాగునీరు అందజేయాలన్నారు.





## విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో భోజనం, మంచినీళ్లు పంపిణీ

విజయవాడ, చైతన్యరథం: విజయవాడ పశ్చిమ నియోజకవర్గ వరద ప్రభావిత ప్రాంతాలలో చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావుతో కలిసి టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎమ్.ఎస్.బేగ్ పర్యటించి బాధితులకు భోజనం, మంచినీరు అందించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు గంగారపు మురళి, బెవర సాయి సుధాకర్, పేరం సత్యనారాయణ, బురా కనకారావు, సుభాని తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు భోజనం ప్యాకెట్లు పంపిణీ

విజయవాడ వరద బాధితులకు ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రాష్ట్ర బ్రాహ్మణ సాధికార సమితి కన్వీనర్ బుచ్చిరాం ప్రసాద్, ఎన్ఆర్ఐ టీడీపీ నాయకులు రావర్ల మురళీ మంగళవారం భోజనం ప్యాకెట్లు, మంచినీరు, పాలు, బిస్కెట్లను పంపిణీ చేశారు. ముంపు ప్రాంతాల్లో ట్రాక్టర్లలో వెళ్లి బాధితులకు ఆహారం అందజేశారు.



# విజయవాడకు లక్ష ఆహార ప్యాకెట్ల తరలింపు

**◆తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి వెల్లడి**

విజయవాడ (చైతన్యరథం): వరద ప్రాంతంలోని బాధితులకు పునరావాస కార్యక్రమాల్లో భాగంగా తూర్పుగోదావరి జిల్లా నుండి 53 వేల మందికి మూడు పూటల ఆహారాన్ని అందించేందుకు మొత్తం 116 వాహనాల్లో ఫుడ్ ప్యాకెట్లను తరలిస్తున్నామని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి తెలిపారు. ఈ దాతృత్వ కార్యక్రమంలో రాజమండ్రి మున్సిపల్ కార్పొరేషన్, రాజమండ్రి ఆర్డీవో, పౌరసరఫరాలు, జిల్లా సహకార అధికారి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి, పరిశ్రమలు, వైద్య ఆరోగ్యం, పాఠశాల విద్య, ఇంటర్మీడియట్ విద్య, రెవిన్యూ, దేవాదాయ తదితర శాఖల అధికారులు పాల్గొని సేకరణ ప్రక్రియను పర్యవేక్షించడం జరిగిందని తెలిపారు. విజయవాడకు ఆహారం, తాగునీరు, బ్రెడ్ లు, పాలు, బిస్కెట్లు తదితరాలు దాతల, కాంట్రాక్టర్లు, వివిధ అసోసియేషన్స్ ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, విద్యా సంస్థల సహకారంతో పంపించడం జరిగిందన్నారు. జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు, రెవిన్యూ, పౌర సరఫరాల, ఇతర శాఖలు అధికారులు చొరవ తీసుకుని సేకరించడం జరిగిందన్నారు. ఆపదలో ఉన్న వారిని ఆదుకునే దిశలో జిల్లా యంత్రాంగం ఇచ్చిన పిలుపు మేరకు ఎందరో స్వచ్ఛందంగా స్పందించి ముందుకు రావడం అభినందనీయమన్నారు. జిల్లా వ్యాప్తంగా ఆహారాన్ని పంపించే క్రమంలో జిల్లాస్థాయి అధికారులనుండి క్షేత్రస్థాయి సిబ్బంది వరకు ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం జరిగిందన్నారు.



**ఉదయం 53 వేల ఆహారపదార్థాలు సరఫరా**

తిరుమల స్కూల్స్ పదివేల ప్యాకెట్లు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ద్వారా 12500 ప్యాకెట్లు, గైడ్ కళాశాల ద్వారా 1500, జీఎస్ఎల్ ద్వారా 2500, హోటల్ అసోసియేషన్ తరపున 2500 , సినిమా అసోసియేషన్ తరపున 1000 , సినిమా డిస్ట్రిబ్యూషన్ అసోసియేషన్ తరపున 1000, ఓ ఎన్ జి సి తరుపున 5000, అసోసియేషన్ తరపున 2000 , ఇస్కాన్ ఆధ్వర్యంలో 5000 , రాజమండ్రి మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో కాంట్రాక్టర్లు 10000 ఫుడ్ ప్యాకెట్స్, 50,000 బిస్కెట్ ప్యాకెట్లు పంపడం జరిగిందన్నారు.

ఆదిత్య కాలేజీ 5000 ప్యాకెట్లు, ప్రైవేటు స్కూల్స్ 5000, ఆర్డీవో రాజమహేంద్రవరం ఆధ్వర్యంలో కాంట్రాక్టర్ల ద్వారా 20000 ప్యాకెట్లు, ఐఎంఏ అసోసియేషన్ 2000 ప్యాకెట్లు, పెట్రోల్ బంక్ అసోసియేషన్ 1500 ప్యాకెట్లు, జీఎస్ఎల్ ప్యాకెట్లు సీసీ వేలు వెన్ను 5000 ప్యాకెట్లు, రెనోవా డెంటల్ కాలేజీ ప్యాకెట్లు ఇండస్ట్రీస్ 1500 ప్యాకెట్లు , వెస్ట్ గోనుగుడు ఐఎస్టిఎస్ ఉమెన్ కాలేజీ 1000 ప్యాకెట్లు , హార్లిక్స్ ఫ్యాక్టరీ 7000 ప్యాకెట్లు జిల్లా సహకార సంస్థ అధ్వర్యంలో కాంట్రాక్టర్ల ఆధ్వర్యంలో 2500 ప్యాకెట్లు సేకరించామన్నారు. ఎస్ ఆర్ కే క్యాటరింగ్ 7000 ప్యాకెట్లు, హోటల్ శ్రీ కేస్ పదివేల ప్యాకెట్లు, సిహెచ్ వెంకటరమణ కొవ్వూరు 5000, లక్ష్మీ హాసిని క్యాటరింగ్ 3000 , ప్రసాద్ కేటరింగ్ 5000, రాజమహేంద్రవరం మున్సిపల్ కార్పొరేషన్ 10000 ప్యాకెట్లు సిద్ధం చేసి పంపడం జరిగిందని తెలిపారు.

## హ్యాట్సాఫ్ కొలికపూడి!



విజయవాడ రూరల్ మండలం అంబాపురంలో వరద సహాయక చర్యల్లో భాగంగా ఓ బాధితురాలికి చెందిన మూటను స్వయంగా నెత్తిన పెట్టుకుని సురక్షిత ప్రాంతానికి తరలిస్తున్న తిరువూరు టీడీపీ ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు

# మానవత్వంతో మెలగండి జగన్‌రెడ్డీ

**◆విపత్కర వేళ రాజకీయాలు మాట్లాడటం దారుణం**

**◆మండిపడ్డ టీడీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం. ధారునాయక్**



అమరావతి (చైతన్యరథం): భారీగా వచ్చిన వరదతో విజయవాడ అతలాకుతల కావడంతో గత మూడు రోజులుగా సీఎం చంద్రబాబునాయుడు స్వయంగా వరద బాధితుల్ని పరామర్శిస్తూ వారికి అండగా నిలుస్తున్నారని టీడీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షుడు ఎం. ధారు నాయక్ వ్యాఖ్యానించారు. వరద ముంపుకు గురైన ప్రాంతాల్లోని పరిస్థితులను చక్కదిద్దుతామని భరోసా కల్పిస్తూ పునరావాస కార్యక్రమాలు వేగంగా చేపడుతున్నారని అన్నారు. సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి బాధితులకు ఆహారం, మంచినీరు, పాలు, మందులు అందజేయడం అభినందనీయమన్నారు. రాష్ట్ర మంత్రులంతా విజయవాడలోనే ఉంటూ పెద్దఎత్తున సహాయసహకారాలు అందిస్తున్నారని అన్నారు. అక్షయ పాత్ర సంస్థ ద్వారా రోజుకు లక్షల మందికి ఆహారం అందించడంతో పాటు హోటల్స్ అసోసియోషన్ వారి అధ్వర్యంలో మరో లక్ష మందికి ఆహారం అందజేస్తున్నారని అన్నారు. వరద నీటిలో చిక్కుకున్న బాధితులు ఎవరూ భయపడాల్సిన పని లేదని, అందరినీ ఆదుకుంటామని, అందరూ ధైర్యంగా ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు భరోసా ఇస్తున్నారని, విజయవాడలోనే ఉంటూ పగలూ, రాత్రి నిర్విరామంగా సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారని అన్నారు. గత ఐదేళ్లు బుడమేరును గాలికొదిలేసిన జగన్.. నేడు ప్రభుత్వంపై బురద చల్లేందుకు వచ్చాడని మండిపడ్డారు. విపత్తుల సమయంలో జగన్ ఏనాడు బాధితుల పక్షాన నిలబడలేదన్నారు. ఐదేళ్ల పదవీకాలంలో సాయంత్రం 5 తరువాత ఒక్క రోజు కూడా జగన్ బయటకు రాలేదన్నారు. ప్రజలు ఇబ్బందుల్లో ఉన్నప్పుడు ప్రజాహితం కోరాలని తెలిపారు. జగన్‌రెడ్డి ఫేక్ ప్రచారం మానుకోవాలని... విమర్శలు నిర్మాణాత్మకంగా ఉండాలన్నారు. చంద్రబాబు ఇంటి కోసం బుడమేరు నీరు డైవర్ట్ చేశారని చెప్పడం జగన్ తెలివితక్కువతనానికి నిదర్శనమని ఆగ్రహం వ్యక్తం చేశారు. వరదలు వచ్చినప్పుడు భూమిపై కాకుండా ఆకాశంలో ఏరియల్ సర్వే చేసే జగన్ నేడు విధిలేని పరిస్థితుల్లో వరద ముంపు ప్రాంతాల్లో పర్యటించారని ఎద్దేవా చేశారు. వరద బాధితులను ఏవిధంగా ఆదుకోవాలో చంద్రబాబుకు తెలుసునని ప్రభుత్వంపై ఎన్ని విమర్శలు చేసినా ప్రయోజనం ఉండదన్నారు. వరద వేళ రాజకీయాలు చేయడం తగని కనీసం ఇటువంటి సమయంలోనైనా మానవత్వంతో ఉండేలా ముసులుకోవాలని ఎం.ధారు నాయక్ హితవు పలికారు.

# యుద్ధ ప్రాతిపదికన సహాయం అందించండి

**◆పార్టీశ్రేణులకు ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షుడు నెట్టెం పిలుపు**

నందిగామ (చైతన్యరథం): వరద బాధితులకు యుద్ధ ప్రాతిపదికన సహాయాన్ని అందించాలని ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షుడు నెట్టెం రఘురామ్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మంగళవారం నందిగామ పట్టణంలో 1 ,7,8 వార్డుల్లో వరద ముప్పు ప్రాంతాలను పర్యటించి బాధిత కుటుంబాలకు అండగా ఉండాలని ఆర్డీవోను కోరారు. గత నాలుగు రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు నందిగామ పట్టణంలోని 1,7,8 వార్డుల్లో వరద ముప్పు ప్రాంతాలలో పర్యటించి వర్షానికి ఇల్లు దెబ్బతిన్న వాళ్ళ ఇళ్లకు వెళ్లి యోగక్షేమాలు అడిగి తెలుసుకుని ప్రభుత్వం నుంచి సత్వరమే సాయమందేలా చూస్తామని రఘురామ్ వ్యాఖ్యానించారు. వరద బాధితులకు కుటుంబాల ఆస్తి నష్టాన్ని అంచనా వేసి త్వరత గతిన సాయం అందేలా చూడాలని ఈ సందర్భంగా కోరారు. తన పర్యటనలో వరద బాధిత కుటుంబాలకు భరోసా కల్పించి ఒకటో వార్డులో చిన్నాభిన్నమైన ఒక కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో నందిగామ పట్టణం తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఎవరూ భయపడొద్దు.. అన్నివిధాలా ఆదుకుంటాం

**◆ వరద బాధితులకు భరోసా కల్పించిన గుంటూరు జిల్లా తెలుగు యువత**

**◆ ఆపన్న హస్తం పేరుతో భోజనం, మంచినీరు సరఫరా**

గుంటూరు (చైతన్యరథం): భారీ వర్షాలు, వరదల వల్ల నష్టపోయిన ప్రజలను ఆదుకోవాలని పార్టీ కార్యకర్తలకు అదిష్టానం పిలుపునిచ్చిన నేపథ్యంలో మంగళవారం గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షుడు రావిపాటి సాయికృష్ణ ఆధ్వర్యంలో 10 వేల మందికి విజయవాడ వరద బాధితులకు అందజేశారు. ఆపన్న హస్తం పేరుతో విజయవాడ వరద బాధితుల కోసం ఆహారం, మంచినీరు తరలించేందుకు సిద్ధం చేసిన బస్సుకు గుంటూరు పశ్చిమ శాసనసభ్యురాలు గళ్లా మాధవి జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం వారు విజయవాడ తరలివెళ్లారు. ఈ సందర్భంగా రావిపాటి సాయి కృష్ణ మాట్లాడుతూ... ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, యువనేత నారా లోకేష్, పల్లా శ్రీనివాస్ ఆదేశాలతో విజయవాడలోని ముంపు ప్రాంతాల్లో పర్యటించి బాధితులకు భోజన ప్యాకెట్లు, మంచినీరు అందజేశామని తెలిపారు. 45,46,47 డివిజన్లలో సహాయ కార్యక్రమాలు చేపడుతున్న మంత్రి అచ్చెన్నాయుడు, ఎమ్మెల్యేలు ప్రత్తిపాటి పుల్లారావు, జూలకంటి బ్రహ్మారెడ్డి, బూర్ల రామాంజనేయులతో కలిసి సహాయ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. వరద ముంపు పూర్తిగా తగ్గే వరకు తాము విజయవాడలోనే ఉండి సహాయక చర్యలు వేగవంతంగా చేపట్టేందుకు కృషి చేస్తామని సాయికృష్ణ వెల్లడించారు. వరద ముంపు నుంచి సాధారణ పరిస్థితులకు చేరే వరకూ బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని ఎవరూ భయపడొద్దని సాయికృష్ణ బాధితులకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మండలపు బంగారు బాబు, అర్బన్ టీడీపీ ప్రధాన కార్యదర్శి ముత్తినేని రాజేష్, బండారు ప్రసాద్, కోటేశ్వరావు, వేణు తదితరులు పాల్గొన్నారు.





# ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్

## ◆9 మంది మావోయిస్టుల మృతి

ఛత్తీస్‌గఢ్: దంతెవాడ-బీజాపూర్ జిల్లాల సరిహద్దుల్లోని దండకారణ్యంలో మంగళవారం భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. భద్రతా బలగాలతో జరిగిన కాల్పుల్లో 9 మంది మావోయిస్టులు మృతి చెందినట్లు పోలీసులు వెల్లడించారు. నిఘా వర్గాల సమాచారం మేరకు ఈ ప్రాంతంలో డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్ , సీఆర్పీఎఫ్ బలగాలు సంయుక్త ఆపరేషన్ చేపట్టాయి. ఈ క్రమంలో భద్రతా బలగాలను చూసిన మావోయిస్టులు వారిపై కాల్పులు జరిపారు. దీంతో భద్రతా బలగాలు ఎదురుకాల్పులు చేపట్టాయి. ఉదయం 10.30 గంటలకు మొదలైన ఎన్ కౌంటర్ ఇంకా కొనసాగుతోందని పోలీసులు వెల్లడించారు. ఇప్పటివరకు 9 మంది మావోయిస్టుల మృతదేహాలు లభ్యమైనట్లు తెలిపారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశమున్నట్లు తెలుస్తోంది. ఘటనాస్థలంలో పెద్దఎత్తున ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు.

ఆగస్టు 29న నారాయణపుర్ జిల్లా అబూజ్మాడ్ అటవీ ప్రాంతంలో భద్రతా బలగాలు-మావోయిస్టు దళాల మధ్య ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. ఇందులో ముగ్గురు మహిళా మావోయిస్టులు మృతి చెందారు. తాజా ఘటనతో కలిపి ఛత్తీస్‌గఢ్‌లో ఈ ఏడాది ఇప్పటివరకు జరిగిన ఎదురుకాల్పుల ఘటనల్లో 154 మంది మావోయిస్టులు మరణించారని పోలీసులు తెలిపారు.

# 'అపరాజిత' బిల్లుకు ఆమోదం

## ◆మహిళల భద్రతే ముఖ్యం

## ◆సీఎం మమతా బెనర్జీ స్పష్టం



కోల్‌కతా: జూనియర్ వైద్యురాలి హత్యాచార ఘటన కలకలం రేపుతోంది. మమత సర్కార్‌పై తీవ్ర విమర్శల నేపథ్యంలో.. అసెంబ్లీలో మంగళవారం బెంగాల్ ప్రభుత్వం హత్యాచార నిరోధక బిల్లును ప్రవేశపెట్టింది. 'అపరాజిత విమెన్ అండ్ చైల్డ్ బిల్లు' పేరిట దానిని తీసుకువచ్చింది. ఇందుకోసం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసింది. చర్చ అనంతరం దీనికి ఏకగ్రీవంగా ఆమోదం లభించింది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి మమతా బెనర్జీ అసెంబ్లీలో మాట్లాడుతూ, ఈ బిల్లు చరిత్రాత్మకమని వ్యాఖ్యానించారు.

"సీబీఐ నుంచి న్యాయం కోరుతున్నాం. దోషులకు మరణశిక్ష విధించాలని కోరుతున్నాం. ఈరోజు మేం ప్రవేశపెట్టిన బిల్లుపై గవర్నర్ సంతకం చేయాలని విపక్షాలు అడగాలి. ఆ తర్వాత దానిని అమలు చేసే బాధ్యత మాది. ఈ బిల్లు ద్వారా కేంద్ర చట్టంలోని లోపాలను సరిద్దిద్దే ప్రయత్నం చేస్తున్నాం. సత్వర విచారణ, బాధితులకు న్యాయం లభించడం ఈ బిల్లు లక్ష్యం. ఒకసారి ఈ బిల్లు పాస్ అయితే.. ప్రత్యేక అపరాజిత టాస్క్ ఫోర్స్‌ను ఏర్పాటుచేస్తాం. అత్యాచారం వంటి దారుణాలు మానవాళికి శాపాలు. ఇలాంటి ఘోరాలు జరగకుండా సామాజిక సంస్కరణలు రావాలి. యూపీ, గుజరాత్ వంటి రాష్ట్రాల్లో మహిళలపై అసాధారణ స్థాయిలో నేరాలు జరుగుతున్నాయి. ఉన్నావ్, హాథ్రస్ కేసుల్లో న్యాయం గురించి ఎవరూ మాట్లాడటం లేదు. కానీ బెంగాల్‌లో మహిళలకు కోర్టుల్లో న్యాయం లభిస్తుంది. మీవలే నేనూ ప్రధాని, హోంమంత్రిపై నినాదాలు చేస్తే ఎలా ఉంటుంది..? మహిళ రక్షణ కోసం సమర్థవంతమైన చట్టాలు తీసుకురాలేని ముఖ్యమంత్రులు రాజీనామా చేయాలని డిమాండ్ చేయండి" అని పేర్కొన్నారు. మృతురాలికి నివాళి అర్పించారు. హత్యాచార ఘటనపై మమత ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శిస్తోన్న విపక్షాలు ఈ బిల్లుకు మద్దతు ఇచ్చాయి.

# తోడేళ్లు కనిపిస్తే కాల్చేయండి

## ◆సీఎం యోగి ఆదిత్యనాథ్ ఆదేశం



లక్నో: ఉత్తరప్రదేశ్‌లోని బహరాయిచ్ జిల్లా ప్రజలను తోడేళ్లు భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. చిన్నారులపై దాడి చేసి వారి ప్రాణాలను బలిగొంటున్నాయి. ఈ పరిస్థితుల్లో యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. తోడేళ్లు కనిపిస్తే కాల్చివేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో చిన్నారులపై తోడేళ్లు దాడి చేసి వారి ప్రాణాలు తీస్తున్నాయి. ఈ నేపథ్యంలో 'ఆపరేషన్ బేడియా' పేరిట గతంలో ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అందులో భాగంగా నాలుగు తోడేళ్లను అటవీ శాఖ అధికారులు పట్టుకున్నారు. అయినా తోడేళు దాడి మాత్రం ఆగకుండా కొనసాగుతున్నది. దీంతో బహరాయిచ్ జిల్లాలో తోడేళ్ల దాడిపై ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ అధ్యక్షతన జరిగిన ఉన్నతస్థాయి సమావేశంలో సమీక్షించారు. ఈ దాడుల ఘటనలకు సంబంధించిన తీవ్రతను దృష్టిలో పెట్టుకుని తోడేళ్లు కనిపిస్తే కాల్చివేయాలని సీఎం యోగి ఆదేశాలు జారీ చేశారు.

సోమవారం రాత్రి గిరిధర్‌పూర్ ప్రాంతంలో అయిదేళ్ల బాలికపై తోడేలు దాడి చేసింది. అంతలో కుటుంబ సభ్యులు స్పందించడంతో బాలికను వదిలి తోడేలు అక్కడి నుంచి పరారైంది. తోడేలును పట్టుకునేందుకు ప్రయత్నించారు. అది చిక్కకుండా పరారైంది. బాలికను వెంటనే ఆసుపత్రికి తరలించారు. ఆ చిన్నారి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నది. మరోవైపు హర్ది ప్రాంతంలో తల్లి పక్కనే నిద్రిస్తున్న బాలుడి పీకను తోడేలు నోట కరిచి



ఎత్తుకెళ్లేందుకు ప్రయత్నించింది.

ఇంతలో వింత శబ్దం వినిపించడంతో.. ఆ తల్లి మేల్కొని తోడేలు మెడను గట్టిగా పట్టుకుంది. అనంతరం ఆమె బిగ్గరగా కేకలు వేసింది. స్థానికులు వెంటనే స్పందించి.. అక్కడికి రావడంతో ఆ బాలుడిని వదిలి తోడేలు పరారైంది. ఆ బాలుడు సైతం ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. బహరాయిచ్ జిల్లాలో వరుస తోడేళ్ల దాడుల కారణంగా 35 గ్రామాల్లో ప్రభుత్వం హై అలర్ట్ ప్రకటించింది.

ఈ ఏడాది జులై 17వ తేదీ నుంచి జిల్లాలో చిన్నారులపై తోడేళ్లు దాడి చేస్తున్నాయని బెహరాయిచ్ జిల్లా కలెక్టర్ మోనికా రాణి వెల్లడించారు. తోడేళ్ల దాడుల్లో ఇప్పటి వరకు 8 మంది మరణించారని తెలిపారు. వారిలో ఏడుగురు చిన్నారులే ఉన్నారన్నారు. ఈ తోడేళ్ల దాడిలో మరో 30 మంది తీవ్రంగా గాయపడ్డారని చెప్పారు. తోడేళ్లను పట్టుకునేందుకు పోలీసులు, అటవీ శాఖ అధికారులు, స్థానిక పంచాయతీ అధికారులు సంయుక్తంగా కలిసి పని చేస్తున్నారని పేర్కొన్నారు. అటవీ ప్రాంతంలో తోడేళ్ల ఆచూకీ కోసం డ్రోన్ల సహాయం తీసుకుంటున్నామని వెల్లడించారు. చిన్నారులపై దాడి చేస్తున్న తోడేళ్లను పట్టుకునేందుకు జిల్లా యంత్రాంగం పలు చర్యలు సైతం చేపట్టిందని వివరించారు.

# కుల గణనపై ఆర్ఎస్ఎస్ తీరు గర్హనీయం

## ◆కాంగ్రెస్ నేతల ఆగ్రహం

న్యూఢిల్లీ: ఎన్నికల్లో లబ్ధి కోసం కుల గణనను రాజకీయ ఉపకరణంగా వినియోగించరాదని, రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆరెస్సెస్) చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ మండిపడింది. ఇప్పుడు కుల గణనకు ఆరెస్సెస్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చిన తర్వాత ప్రధాని ప్రజలకు ఇచ్చిన మరో హామీని దోచుకొని, కులగణనను నిర్వహిస్తారా అని కాంగ్రెస్ కమ్యూనికేషన్స్ ఇన్‌చార్జ్ జనరల్ సెక్రటరీ జైరాం రమేశ్ ప్రశ్నించారు.

"కుల గణనకు అనుమతి ఇవ్వడానికి ఆరెస్సెస్ ఎవరు? ఎన్నికల ప్రచారానికి కుల గణనను దుర్వినియోగం చేయరాదని ఆరెస్సెస్ చెప్పడం వెనక అర్థం ఏమిటి? ఆ సంస్థ ఏమైనా న్యాయమూర్తి స్థానంలో ఉందా?" అని ఆయన ప్రశ్నించారు. దళితులు, ఆదివాసీలు, ఓబీసీల రిజర్వేషన్లపై 50 శాతం పరిమితిని తొలగించడానికి రాజ్యాంగ సవరణ చేయాల్సిన అంశంపై ఆరెస్సెస్ ఇంతకాలం ఎందుకు మౌనంగా ఉంటుందని దుయ్యబట్టారు.

ఆరెస్సెస్ వ్యాఖ్యలపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే స్పందించారు. "దేశ రాజ్యాంగానికి బదులు మనుస్మృతికి అనుకూలంగా ఉన్న సంఘ్ పరివార్ దళితులు, గిరిజనులు, వెనకబడిన తరగతులు, పేద-బడుగు బలహీన వర్గాల భాగస్వామ్యం, అభివృద్ధి గురించి ఆలోచిస్తుందా? కులగణనకు తాము అనుకూలమో, వ్యతిరేకమో ఆరెస్సెస్ దేశానికి స్పష్టంగా చెప్పాలి" అని సోషల్ మీడియా వేదికగా పోస్ట్ చేశారు.

రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ మూడ్రోజులపాటు కేరళలోని పాలక్కడ్‌లో నిర్వహించిన జాతీయస్థాయి సమన్వయ సమావేశాల్లో భాగంగా సోమవారం ఆ సంస్థ జాతీయస్థాయి ప్రతినిధి సునీల్ అంబేకర్ మీడియాతో మాట్లాడుతూ "ప్రభుత్వాలు సమాచార అవసరాల కోసం కుల గణనను చేపట్టవచ్చు. మన సమాజంలో కులాల ప్రతిస్పందనలు చాలా సున్నితమైన అంశాలు. జాతీయ సమగ్రతకు అవి చాలా ముఖ్యం. అయినా కులగణన సమాచారాన్ని ఎన్నికల ప్రచారాల కోసం వినియోగించకూడదు. సంబంధిత వర్గాల సంక్షేమానికి తప్పకుండా వాడుకోవచ్చు. వీటిని నిర్వహించే క్రమంలో అన్నిపక్షాలు సామాజిక సమగ్రత దెబ్బతినకుండా చూసుకోవాలి" అని పేర్కొన్నారు.

# 8 రోజుల సీబీఐ కస్టడీకి ప్రొఫెసర్ సందీప్ ఘోష్

కోల్‌కతా: కోల్‌కతా ఆర్‌జీ కర్ మెడికల్ కాలేజీ ఆసుపత్రిలో ఆర్థిక అవకతవకలు చోటు చేసుకున్నాయనే ఆరోపణలపై అరెస్టయిన మాజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సందీప్ ఘోష్‌కు కోర్టు 8 రోజుల సీబీఐ కస్టడీ విధించింది. ఈ మేరకు కోల్‌కతాలోని సీబీఐ ప్రత్యేక కోర్టు మంగళవారం ఆదేశాలు జారీ చేసింది. ఇవే ఆరోపణలపై సోమవారం ప్రొ. సందీప్ ఘోష్‌ను సీబీఐ అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. ఆయనతోపాటు మరో ముగ్గురు బిప్లవ్ సింఘా, సుమన్ హజారా, అఫ్సర్ అలీ ఖాన్‌లను సైతం సీబీఐ అరెస్ట్ చేసింది.

మంగళవారం ప్రత్యేక కోర్టులో వీరిని సీబీఐ ప్రవేశపెట్టింది. ఈ నేపథ్యంలో వారికి 8 రోజుల సీబీఐ కస్టడీ విధిస్తూ.. కోర్టు ఆదేశించింది. అనంతరం ఈ కేసును సెప్టెంబర్ 10వ తేదీకి సీబీఐ కోర్టు వాయిదా వేసింది. అయితే ఈ కేసులో విచారించేందుకు 10 రోజులపాటు వీరిని తమ కస్టడీకి అప్పగించాలని కోర్టును సీబీఐ అభ్యర్థించింది. కానీ కోర్టు మాత్రం కేవలం 8 రోజులు మాత్రమే వీరిని కస్టడీకి అప్పగిస్తూ ఆదేశించింది. ఇక కేసులో తనకు బెయిల్ మంజూరు చేయాలంటూ నలుగురిలో ఒకరైన అఫ్సర్ అలీ ఖాన్ పెట్టుకున్న పిటిషన్‌ను కోర్టు తోసిపుచ్చింది. ఆగస్ట్ 9వ తేదీన కోల్‌కతాలోని ఆర్ జీ కర్ మెడికల్ కాలేజీ ఆసుపత్రిలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ ట్రెయినీ వైద్యురాలిపై హత్యాచారం జరిగింది. ఈ హత్యాచారం ఘటన జరిగిన కొన్ని గంటలకే కాలేజీ ప్రిన్సిపల్ పదవికి ప్రొ. సందీప్ ఘోష్ రాజీనామా చేశారు. అనంతరం ఎక్స్ వేదికగా ఈ హత్యాచార ఘటనపై స్పందిస్తూ.. మృతురాలు తన కుమార్తెతో సమానమన్నారు. ఈ తరహా ఘటనలు భవిష్యత్తులో జరగకుండా ఉండాలని ఆయన ఆకాంక్షించారు.

# కూలిన హెలికాప్టర్..ముగ్గురు గల్లంతు

అహ్మదాబాద్: భారత తీర గస్తీ దళానికి చెందిన ఓ తేలికపాటి హెలికాప్టర్ ప్రమాదానికి గురైంది. అత్యవసర ఆపరేషన్‌కు వెళుండగా అరేబియా సముద్రంపై అత్యవసరంగా ల్యాండ్ అవుతూ కూలిపోయింది. ఈ ఘటనలో సిబ్బంది ఒకరిని కోస్ట్ గార్డ్ సిబ్బంది రక్షించగా.. మరో ముగ్గురు గల్లంతైనట్లు అధికారులు వెల్లడించారు.

పోర్‌బందరుకు 45 కిలోమీటర్ల దూరంలో అరేబియా సముద్రంలో ఉన్న మోటార్ ట్యాంకర్ హరిలీలాలో ఓ సిబ్బందికి తీవ్ర గాయమైంది. దీంతో ఆ ట్యాంకర్ మాస్టర్ నుంచి తీర గస్తీ దళానికి అత్యవసర సందేశం అందింది. గాయపడిన ఆ సిబ్బందిని తరలించేందుకు సోమవారం రాత్రి 11 గంటల ప్రాంతంలో కోస్ట్‌గార్డుకు చెందిన అధునాతన తేలికపాటి హెలికాప్టర్ బయల్దేరింది. మార్గమధ్యలో ఇందులో సమస్య తలెత్తి సముద్రంపై ఎమర్జెన్సీ ల్యాండ్ అవ్వాల్సి వచ్చింది. ఈ క్రమంలోనే హెలికాప్టర్ ప్రమాదానికి గురైంది. ఈ ఘటన సమయంలో అందులో నలుగురు సిబ్బంది ఉన్నారు.

అప్రమత్తమైన కోస్ట్‌గార్డ్ దళాలు తక్షణమే సహాయక చర్యలు చేపట్టాయి. హెలికాప్టర్ శకలాన్ని గుర్తించి అందులో ఒకరిని కాపాడారు. మరో ముగ్గురు గల్లంతవగా వారి కోసం గాలింపుచర్యలు చేపట్టారు. నాలుగు నౌకలు, రెండు ఎయిర్ క్రాఫ్టతో సహాయక చర్యలు కొనసాగుతున్నట్లు కోస్ట్ గార్డ్ అధికారులు వెల్లడించారు. ఈ ప్రమాదానికి గురైన హెలికాప్టర్ ఇటీవల గుజరాత్ వర్షాల సమయంలో 67 మందిని కాపాడి సురక్షిత ప్రాంతాలకు తరలించినట్లు అధికారులు తెలిపారు.